## కోట్‌పల్లి ప్రాజెక్టులో పర్యాటకుల సందడి



**ధారూరు, సెప్టెంబర్7,ప్రభాతవార్త:**కోట్‌పల్లి ప్రాజెక్టుకు పర్యాటకుల తాకిడి భారీగా పెరిగింది. ఆదివారం సెలవు రోజు కావడంతో వికారాబాద్ జిల్లా ధారూర్ మండల పరిధిలోని కోట్ పల్లి ప్రాజెక్టుకు భారీగా తరలివచ్చారు. పచ్చని చెట్లు ఆహ్లాదకరమైనవాతావరణం చల్లనిగాలి ఉండడంతో పర్యాటకులు ఇక్కడ గడిపేందుకు ఆసక్తి కనబరుస్తున్నారు. ప్రాజెక్టు నీటిలో బోటింగ్ చేస్తూ కుటుంబ సభ్యులతో ఎంతో ఉల్లాసంగా గడుపుతున్నారు. పర్యటకుల రాకతో ప్రాజెక్టు పరిసరాల్లో సందడి వాతావరణం నెలకొంది. ఫొటోలు, సెల్ఫీలు దిగి చెట్ల కింద కూర్చొని వనభోజనాలు చేశారు. ఇక్కడకి హైదరాబాద్, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తదితర ప్రాంతాల్లో నుంచి పర్యాటకులు వస్తుంటారు...

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త

## మైనర్ బాలికపై లైంగిక దాడి..

**యాచారం, సెప్టెంబరు6, ప్రభాతవార్త:** దళిత మైనర్ బాలికపై లైంగిక దాడి పాల్పడగా మరో యువకుడు ఆ దాడికి ఒడికట్టడంతో బాలిక 100 నెంబర్ కు ఫోన్ చేయగా దారుణ ఘటన వెలుగులోకి వచ్చిన సంఘటన యాచారం పోలీస్ స్టేషన్ లో శనివారం రాత్రి చోటు చేసుకుంది. స్థానికులు, యాచారం సిఐ నందీశ్వర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. యాచారం మండల పరిధిలోని నంది వనపర్తి గ్రామంలో శనివారం రాత్రి గ్రామంలో ఊరంతా వినాయక నిమజ్జనం వాతావరణం కొనసాగుతుంది. ఊరేగింపులో పాల్గొనడానికి వెళ్లిన మైనర్ బాలిక ను అదే గ్రామానికి చెందిన గడల క్రాంతికుమార్ (27) భాషమోనీ క్రాంతి కుమార్ (24) మీ తల్లికి ప్రమాదం జరిగిందని అక్కడికి తీసుకెళ్తామని ఇద్దరూ నందివనపర్తి తాడిపర్తి గ్రామాల మధ్య గల ఆంజనేయ స్వామి దేవాలయం వెనకాల ఉన్న గెస్ట్ హౌస్ కి తీసుకెళ్లారు. బెదిరించి అత్యాచారానికి ప్రయత్నించడంతో బాలిక తన వద్ద ఉన్న ఫోన్ తో 100 నెంబర్ కు డయల్ చేయగా పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. దీంతో వెంటనే అక్కడినుండి ఇద్దరు యువకులు పరారయ్యారు. మైనర్ బాలిక తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. వైద్య పరీక్షలు నిమిత్తం బాలికను హైదరాబాదులోని ఏరియా హాస్పిటల్ కు తరలించినట్లు తెలిపారు

## కాంగ్రెస్ తోనే పేదలకు సంక్షేమం




లబ్దిదారులకు రేషన్‌కార్డు పత్రాలను అందజేస్తున్న మాజీ వార్డు సభ్యులు మంచాల ప్రవీణ్‌కుమార్

**కీసర,సెప్టెంబరు7,ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వంతోనే పేదలకు సంక్షేమం లభిస్తుందని గోదుమకుంట మాజీ వార్డు సభ్యులు మంచాల ప్రవీణ్‌కుమార్ తెలిపారు. ఆదివారం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు.అనంతరం గోదుమకుంట గ్రామంలో రేషన్ షాపు దగ్గర 180 మందికి కొత్త రేషన్ కార్డు లబ్దిదారులకు రేషన్ పత్రాలను అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక గత టిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలు ఏఒక్కరికికూడారేషన్‌కార్డులు ఇవ్వలేద న్నారు.పేద ప్రజలు రేషన్‌కార్డులు,డబుల్ బెడ్‌రూం ఇండ్ల కొరకు కలెక్టర్ కార్యాలయం చుట్టూ ఎన్నోసార్లు తిరిగి తిరిగి విసిగిపోయారన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధి కారంలోకి రాగానే ప్రతి నిరుపేద కటుంబానికి తెల్ల రేషన్ కార్డులు ఇవ్వడం జరిగిందన్నారు. అలాగే గ్రామంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వడం జరిగిందన్నారు.మహిళలకు ఆర్‌టిసి బస్సులలో ఉచిత ప్రయాణం కల్పించడం జరిగిందన్నారు.కాంగ్రెస్‌ప్రభుత్వం హయాంలో నిరు పేదలకు అనేకపథకాలుతీసుకురావడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్‌పార్టీ అద్యక్షులు చీర కుమార్,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీర వినోద్,మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సుమతి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వంగేటి పర్వత రెడ్డి, సత్తిరెడ్డి,పురుషోత్తంరెడ్డి,మంచాల శ్రీనివాస్,చీర లక్ష్మయ్య, చీర శేఖర్,చీర పాండు, క్రిష్ణరెడ్డి,చీర జంగయ్య, చీర సతీష్,నాచారం రాజయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మా ఊళ్ళో మందు అమ్మొద్దు..

### మద్యం అమ్మితే రూ.5 లక్షలు జరిమానా.. తీర్మాణించిన గిరిగెట్‌పల్లి గ్రామ మహిళలు



**వికారాబాద్, సెప్టెంబరు 7, ప్రభాతవార్త :** మా ఊళ్ళో మందు అమ్మొద్దు..అమ్మితే రూ.5 లక్షలు జరిమాన విధించాల్సిందే అంటూ గ్రామంలోని మహిళలు ఏక గ్రీవంగా తీర్మాణించారు. వివరాల్లోకి వెళ్ళితే..వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని గిరిగేట్‌పల్లి మద్యపాన నిషేధంపై గ్రామస్తులు, మహిళలు బెల్టు షాపుల్లోని దుకాణాల్లోని మద్యం బాటిళ్ళు తీసుకుని పగులగొట్టారు. గ్రామంలో మద్యం విక్రయిస్తే రూ.5 లక్షల జరిమానా విధించాలని మూకుమ్మడిగా తీర్మాణించారు. ఈ సమావేశానికి గ్రామ పెద్దలు యువ జన సంఘాలు మహిళా సంఘాలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. గ్రామంలో మద్యంతో ఎన్నో కుటుంబాలు రోడ్డు పాలవుతున్నాయని, అందుకే గ్రామంలో మద్యపానం నిషేధం చేస్తున్నామని మహిళా సంఘాలు, యువ జన సంఘాలు ప్రకటన చేశారు. ఇప్పటి నుంచి ఎవరి షాపులో మద్యం కనిపించిన వారిపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

## ఛలో కలెక్టరేట్ మహా ధర్నాకు తరలి రావాలి

### -ఎంఎస్‌పీ జిల్లా అధ్యక్షులు ఆనంద్ మాది గ



**వికారాబాద్, సెప్టెంబర్7, ప్రభాతవార్త :** వృద్ధులు, వితంతువులు, వికలాంగుల పెన్షన్లు పెంచాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఛలో కలెక్టరేట్ మహా ధర్నా కార్యక్రమం చేపట్టనున్నామని, ఈ ధర్నాకు అధిక సంఖ్యలో తరలి రావాలని మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా అధ్యక్షులు ఆనంద్ మాదిగ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆదివారం పట్టణంలోని పలు కాలనీల్లో సన్నాహక సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వృద్ధులు,వితంతువులు,ఒంటరి మహిళలు చేయుత పెన్షన్ల ను 2 వేల నుంచి 4 వేలకు పెంచాలని, వికలాంగుల పెన్షన్ 4 వేల నుంచి 6 వేల రూపాయలు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కండరాల క్షీణిత కలిగిన వారికి 15 వేల రూపాయలు ఇవ్వాలని కోరారు. ఈ డిమాండ్‌లను ప్రభుత్వానికి విన్నవించేందుకు ఈ మహా ధర్నాను సోమవారం ఉదయం 11 గంటలకి తలపెట్టామని అన్నారు. చేయుత పెన్షన్ దారులు,వికలాంగులు, వితంతువులు, ఒంటరి మహిళల చే వికలాంగుల హక్కుల పోరాట సమితి, ఎంఆర్‌పీఎస్, ఎంఎస్‌పీ ఆధ్వర్యంలో వందలాదిమందిచే చలో కలెక్టర్ కార్యక్రమం విజయవంతం చేయనున్నట్లు తెలిపారు. ఎన్నికల సమయంలో రేవంత్ రెడ్డి వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, వికలాంగుల పెన్షన్ పెంచుతామని హామీ ఇచ్చి 20 నెలలు గడిచిన వృద్ధులు వితంతువులు వికలాంగుల పెంచాల్సిన పెన్షన్ పెంచకుండా ఎన్నో కార్యక్రమాలకు నిధులు వెచ్చిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ వారు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ, మందకృష్ణ మాదిగ వేలాది మందితో మహాధర్నా కార్యక్రమాలకు పిలుపు ఇవ్వడం జరిందని పేర్కొన్నారు. ఇందులో భాగంగానే కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహించి ప్రభుత్వ పెద్దలకు క నువిప్పు కలిగింపజేసి పెన్ష న్లు సాధించుకుంటామని వెల్లడించారు. అప్పటికీ ప్రభుత్వం స్పంధించకుంటే, నిరసన కార్యక్రమాలు ఉధృతం చేసి పెన్షన్లు పెంచే వరకు పోరాటం ఆగదని భవిష్యత్తులో తీసుకునే ఉద్యమ కార్యచరణలో భాగంగా జరగ నున్న పరిణామాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాధ్యత వహించాల్సి వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుభాష్ మాదిగ, మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా కార్యదర్శి డప్పు మహేందర్ మాదిగపాల్గొన్నారు.

## స్థానిక పోరుపై యువతలో పెరుగుతున్న ఆసక్తి!

**పంచాయితీ ఎన్నికలు**




**రంగారెడ్డిఅర్బన్, సెప్టెంబరు7,ప్రభాతవార్త:-** త్వరలో నిర్వహించనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లోపోటీ చేసేందుకుచాలామంది యువకులు సన్నద్ధమవుతున్నారు. ఏ నోటా విన్నా ప్రస్తుతం పంచాయతీ ఎన్నికల మాటనే. ప్రతి గ్రామంలో ఈసారి యువకులు పోటీకి దిగుతారని చెబుతున్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా గ్రామాల్లో అభివృద్ధి జరగడం లేదని చెబుతున్నారు. ఈసారి తాము నిలబడి గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి ఆదర్శంగా చేస్తామని భావిస్తున్నారు. ఇప్పటికే గ్రామాల్లో యువకులుప్రచారాన్ని మొదలు పెట్టి రాజకియాన్నివేడెక్కిస్తున్నారు. పార్టీలకు అతీతంగా పోటీచేస్తామని, తాము గెలిస్తే గ్రామంలో పలానా అభివృద్ధి కార్యక్రమాలు చేస్తామని చెబుతున్నారు. అర్హులైన వారికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం నుంచి వచ్చే అన్ని పథకాలను సద్వినియోగం అయ్యేలా కృషి చేస్తామని తెలియజేస్తున్నారు. ఎలాంటి అవినీతికి పాల్పడకుండా పాలన కొనసాగు తుందని, ప్రజల తరుపున ప్రశ్నించే గొంతుగా ఉంటామని గ్రామల్లో ఇప్పటి నుంచే భరోసా కల్పిస్తున్నారు.

**-ఆందోళనలో ఆశావహులు..**

యువత ఉత్సాహంగా ఎన్నికల్లో పోటీ చేస్తామని చెబుతుండడంతో అన్ని పార్టీలలో పెద్ద లీడర్లుగా కొనసాగుతున్నవారు,కొత్తగా పోటీ చేయాలను కుంటున్న వారు ఆందోళనకు గురవుతున్నారు. సర్పంచ్‌లుగా,ఎంపీటీసీలుగా పోటీ చేసేందుకు అస్త్రాలను సిద్ధం చేసుకుటున్న వారికి ఈసారి ఎన్ని డబ్బులు ఖర్చు చేసినా పోటీ మాత్రం యువకులతో తీవ్రంగా ఉండనున్నట్లు మాత్రం స్పష్టమవుతోంది. యువకుల నుంచి పోటీ తప్పదని స్పష్టం కావడంతో రాజకీయాల్లో కొనసాగుతున్న ఆశావహులు గ్రామాల్లో విందు రాజకీయాలు,ఓదార్పు రాజకీయాలను మొదలు పెట్టారు. గ్రామంలో ఎవరైన మరణించినా, శుభకార్యాలు ఉన్నఇంట్లో వాలిపోయి అన్ని కార్యక్రమాల్లో పాలుపంచు కుంటూ అష్టకష్టాలు పడుతూ వారి మన్ననలు పొందేందుకు కష్టపడుతున్నారు. ఇప్పటి వరకు ఇతర పార్టీలలో ఉంటూ సుదీర్ఘ కాలంగా ఉన్న వావరితో యువకులు పంచాయతీ ఎన్నికల్లో తలపడేందుకు సిద్ధమవుతున్నారు.

**-సోషల్ మీడియాను..**

నేటి రోజుల్లో జేబులో డబ్బులు లేకున్నా ప్రతి ఒక్కరికి మాత్రం ఆడ, మగ తేడా లేకుండా సెల్‌పోన్ తప్పనిసరైంది. దీంతో యువకులు సోషల్ మీడియాను ఎక్కువగా వాడు కుంటున్నారు. ప్రతి రోజు ఉదయం నుంచి మొదలు అర్ధరాత్రి వరకు రాజకీయంపై చర్చలు పెడుతూ, గ్రూపు చాటింగ్‌లు చేస్తూ,స్టేటస్‌లు పెట్టుకుంటూ యువకులు రాజకీయాల్లోకి వచ్చేలా ప్రత్యేక కార్యక్రమాలను కొనసాగిస్తున్నారు.

-రిజర్వేషన్ల కోసం..

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ల ఖరారు కోసం ఆశావహులు ఎదురుచూస్తున్నారు. అధికారుల వద్దకు వెళ్లి గత రిజర్వేషన్లు ఖరారు అవుతాయా లేదంటే రిజర్వేషన్లు మారుతాయా అని వాకబు చేస్తున్నారు. ఇది వరకే ఉన్న రిజర్వేషన్లనే ఈ సారి కూడా ఉంటే పోటీదారులు ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. అన్ని కలిసొచ్చి అనుకూలంగా రిజర్వేషన్లు వస్తే మాత్రం తప్పనిసరిగా ఎన్నికల్లో పోటీ చేయడం ఖాయమని గ్రామాల్లో ఆశావహులు ఇంటింటికి తిరుగుతూఓటర్లనుకలుస్తూ మచ్చిగా చేసుకుంటు న్నారు. రిజర్వేషన్లు ఖరారు అయితే మరికొంత మంది సైతం బయటకు వచ్చే అవకాశం ఉండకపోలేదు.

## బదిలీపై వెళ్లిన మూడు మండలాల ఎంపిడిఓలు, ఎంపిఓలు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబరు 7, ప్రభాతవార్త**

జిల్లాలోని గ్రామపంచాయతీలుఅన్ని కూడ మున్సిపాల్టీల్లో విలీనం కావటంతో మేడ్చల్ జిల్లా పరిధిలో ఉన్న మూడు మండలాల ఎంపిడిఓలు, ఎంపిఓలు బదిలీ కావటంతో వారి స్థానంలో ఇన్‌చార్జి ఎంపిడిఓలు నియమితులై బాధ్యతలు నిర్వహిస్తున్నారు. శామీర్‌పేట ఎంపిడిఓ మమతాబాయి జనగాం జిల్లా బచ్చపేట మండల ఎంపిడిఓగా బదిలీపై వెళ్లారు. ఆమె స్థానంలో మేడ్చల్ జిల్లా పరిషత్‌లో సూపరిండెంట్‌గా విధులు నిర్వహిస్తున్న ఎం.సంపత్‌కుమార్ శామీర్‌పేట మండల ఇన్‌చార్జి ఎంపిడిఓ (ఎఫ్‌ఎసి)గా నియమితులై బాధ్యతలు నిర్వహిస్తున్నారు. అదే విధంగా మేడ్చల్ ఎంపిడిఓ వసంతలక్ష్మి నల్గొండ జిల్లా గట్టుపల్లి మండల ఎంపిడిఓగా బదిలీపై వెళ్లారు. ఆమె స్థానంలో మేడ్చల్ ఇన్‌చార్జి ఎంపిడిఓగా ఆ మండల పరిషత్‌లో సూపరిండెంట్‌గా విధులు నిర్వహిస్తున్న ఉదయ్‌కుమార్ నియమితులై బాధ్యతలు నిర్వహిస్తున్నారు. మూడుచింతలపల్లి ఎంపిడిఓ గీతారెడ్డి యాదాద్రి-భువనగిరి జిల్లా తుర్కపల్లి మండల ఎంపిడిఓగా బదిలీపై వెళ్లారు. ఆమె స్థానంలో ఇన్‌చార్జి ఎంపిడిఓగా మూడుచింతపల్లి మండల పరిషత్‌లో సూపరిండెంట్‌గా పనిచేస్తున్న రత్నంరాజ్ నియమితులై బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఎంపిడిఓలు బదిలీ అయి రిలీవ్ కావటంతో ఇక ఇన్‌చార్జి ఎంపిడిఓలుగా వారు బాధ్యతలు చేపట్టారు. అదే విధంగా శామీర్‌పేట ఎంపిఓ వినూత్న యాదాద్రి-భువనగిరి జిల్లా బీబీనగర్ మండల ఎంపిఓగా, మేడ్చల్ ఎంపిఓసునీత నల్గొండ జిల్లాకు గట్టుప్పల్ ఎంపిఓగా, మూడుచింతలపల్లి ఎంపిఓ మంగతాయారు నల్గొండ జిల్లా పెద్దూర్ ఎంపిఓగా బదిలీ అయ్యారు. ఇక జిల్లాలోని అన్ని గ్రామపంచాయతీలు కూడ మున్సిపాల్టీల పరిధిలో ఉండటంతో ఎంపిఓ పోస్టులు అంటూ లేకపోవటంతో పాటు జిల్లాలోని మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయాలు అన్ని కూడ ఇక త్వరలోనే కనుమరుగు అయ్యే అవకాశాలు ఉన్నట్లు చెప్పవచ్చు. ఇప్పటికే ఘట్‌కేసర్, కీసర మండల పరిషత్‌లు ముందుగానే కనుమరుగు కావటం జరిగింది. ఇక శామీర్‌పేట, మేడ్చల్, మూడుచింతపల్లి మండల పరిషత్‌లు ఉండి ఇన్‌చార్జి ఎంపిడిఓలతో, కొద్ది పాటి సిబ్బందితో పరిపాలన విధులు నిర్వహిస్తున్నారు. గతంలో పనిచేసిన గ్రామపంచాయతీ కార్యదర్శులు అందరు కూడ మున్సిపాల్టీల్లో విధులు నిర్వహిస్తున్నప్పటికీ వీరు ఇప్పటికీ ఆయా ఎంపిడిఓల మండల పరిషత్‌ల నుంచి వేతనాలు పొందుతున్నారు.

## వినాయకుని లడ్డూ 51కిలోలు

### ..రూ.4లక్షల5వేల రూపాయలకు భీముడు కైవసం

**శామీర్‌పేట, సెప్టెంబరు 7, ప్రభాతవార్త**



దేవరయాంజాల్‌లోహనుమాన్‌యూత్ అసోసియేషన్ వారు ఏర్పాటు చేసిన వినాయకుని మండపం వద్ద లడ్డూ 51కిలోలు వేలం వేయగా రూ.4లక్షల5వేల రూపాయలకు ఇంటర్నెట్ భీముడు ఆ లడ్డూను కైవసం చేసుకున్నారు. శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీలోని దేవరయాంజాల్‌లో హనుమాన్ యూత్ అసోసియేషన్ వారు హనుమాన్ దేవాలయం వద్ద ఏర్పాటు చేసిన వినాయకుని విగ్రహం వద్ద వినాయకునికి పూజలు చేసి లడ్డూకు వేలం నిర్వహించగ ఇంటర్నెట్ భీముడు 4లక్షల 5వేల రూపాయలకు కైవసం చేసుకోవటంతో ఆ గ్రామ మాజీ సర్పంచు ఇ. శ్రీనివాస్‌వ ఐదిరాజ్,టిపిసిసి ప్రధాన కార్యదర్శి పీసరి మహిపాల్‌రెడ్డితో కలిసి భీముడుకు ఆ లడ్డూను అందజేశారు. లడ్డూ తీసుకున్ని భక్తున్ని, అతని కుటుంబాన్ని వినాయకుడు దేవదేవుడు సుఖ సంతోషాలు ఆయారా ర్యోగాలతో ఉండాలని కోరుకుంటున్నట్లు ఆ యూత్ వారు తెలిపారు. హనుమాన్ యూత్ అసోసియేషన్ సభ్యులు, స్థానికులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా వినాయక నిమజ్జనం



**షాబాద్, సెప్టెంబరు 7, ప్రభాతవార్త:**

మండలంలో వినాయక నిమజ్జనం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. శనివారం రాత్రి షాబాద్లో నిర్వహించన లడ్డూ వేలం పాటలో గణేష్ చౌక్ లడ్డూను మాజీ ఎంపీటీసీ కుమ్మరి చెన్నయ్య రూ.18లక్షల11 వందలు, కాళీమందిర్ లడ్డూను దర్పల్లి రవీందర్ గౌడ్ రూ.2లక్షల 11వేలు. శివాలయం లడూను ఎర్రోళ్ల మహేందర్ గౌడ్ రూ. 1లక్ష50వేలకు వేలంపాటలో కైవసం చేసుకున్నారు. అనంతరం వినాయకులను ఊరేగింపు నిర్వహించి చెరువులో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా శామీర్‌పేటలో వినాయక నిమజ్జనాలు



.శామీర్‌పేట పెద్ద చెరువులో వినాయకుల నిమజ్జనాలు కొనసాగిన దృశ్యం

### కొనసాగిన నిమజ్జనాలు, భక్తులతో సందడి

**శామీర్‌పేట, సెప్టెంబరు 7, ప్రభాతవార్త**

శామీర్‌పేట పెద్ద చెరువులో వినాయక నిమజ్జనాలు ఆదివారం ఉదయం వరకు కూడ కొనసాగాయి. శామీర్‌పేట పెద్ద చెరువు వద్దకు వినాయకులను శనివారం రాత్రి నుంచి ఆదివారం ఉదయం వరకు వినాయకుల విగ్రహాలను ఊరేగింపులతో తీసుకవచ్చి పూజలు చేసి నిమజ్జనాలు చేశారు. జిల్లా అధికార యంత్రాంగం చెరువు ప్రాంగణంలో ఈ సారి రెండు చోట్ల నిమజ్జనాలకు క్రేన్‌లను వేరువేరుగా ఏర్పాటు చేయటంతో పాటు చెరువు పరిధిలో ప్రమాదాలు జరగకుండ బారికేడ్స్ ఏర్పాటు చేసి ప్రశాంతంగ వినాయక నిమజ్జన కార్యక్రమాలు జరిగేలా ఏర్పాట్లు చేశారు. శామీర్‌పేట, మూడుచింతలపల్లి మండలాల, అదే విధంగ తూంకుంట మున్సిపాల్టీ ప్రాంతాల నుంచి, నగర శివారులోని అల్వాల్, బొల్లారం పలు ప్రాంతాల నుంచి వినాయకులను నిమజ్జనం కోసం శామీర్‌పేట పెద్ద చెరువుకు తీసుకరావటం జరిగింది. ఈ సారి శామీర్‌పేట పెద్దచెరువులో చిన్నవి, పెద్దవి పూర్తిగ సుమారు 5వేలకు పైగా వినాయక విగ్రహాలను నిమజ్జనం చేశారు. శామీర్‌పేట పెద్ద చెరువు వద్ద జరిగిన వినాయకుల నిమజ్జనాల సందర్భంగ పోలీసు ఉన్నతాధికారులు, జిల్లా సంబంధిత అధికారులు పాల్గొని పర్యవేక్షించటం జరిగింది. జైభోలో గణపతి అంటూ నినాదాలు చేస్తూ వినాయకులను నిమజ్జనం చేశారు. జిల్లా, మండల, మున్సిపాల్టీల అధికారులు, సిబ్బంది, పోలీసు అధికారులు, సిబ్బంది విధులు నిర్వహించారు. గతంలో కన్నా ఈ సారి మాత్రం శామీర్‌పేట పెద్ద చెరువు వద్ద వినాయకుల నిమజ్జనం కోసం భారీ ఏర్పాట్లు చేశారు. ఈ పెద్ద చెరువు నిండుదశలో నీరు ఉండి అందరిని భక్తులను ఆకట్టుకుంటుంది. చెరువులో నీటిమట్టం 33అడుగులకు 32అడుగుల నీటిమట్టం ఉండటంతో ఎవరికి ఎలాంటి ఇబ్బందులు లేకుండ ప్రమాదాలు జరగకుండ ఏర్పాట్లు చేశారు.



.వినాయక నిమజ్జనాలతో శామీర్‌పేట పెద్ద చెరువు భక్తులతో సందడిగా మారిన దృశ్యం

# ఆలయాలు మూసివేత

### నేటి ఉదయం సంప్రోక్షణ..పునఃదర్శనం

**బేగంపేట సెప్టెంబరు 7, ప్రభాతవార్త :** సంపూర్ణ చంద్ర గ్రహణం కారణంగా సికింద్రాబాద్ శ్రీఉజ్జయినీ మహాకాళీ అమ్మ వారి ఆలయం, ఎస్పీరోడ్డు శ్రీవీరహనుమాన్ ఆలయం, బేగంపేట శ్రీకట్టమైసమ్మ అమ్మ వారి ఆలయాలను ఆదివారం మూసివేశారు. సోమవారం ఉదయం యాధావిధిగా ఆలయాలను తెరిచి శుభ్రపరిచి తిరిగి భక్తులను దర్శనానికి అనుమతిస్తారు.

**జూబ్లీహిల్స్ :** చంద్రగ్రహణం నేపథ్యంలో జూబ్లీహిల్స్, బంజారాహిల్స్‌లోని పలు ప్రధాన ఆలయాలను ఆదివారం మధ్యాహ్నాం మూసివేశారు. జూబ్లీహిల్స్‌లోని పెద్దమ్మతల్లి దేవాలయం, జూబ్లీహిల్స్ టీటీడీ దేవాలయంతోపాటు వివిధ ప్రాంతాల్లో ఉన్న దేవాలయాలను మూసివేశారు. అలాగే బంజారాహిల్స్‌లోని పూరి జగన్నాథ్ దేవాలయం, లక్ష్మీనర్సింహస్వామి గోల్డెన్ టెంపుల్, ఫిల్మ్‌నగర్‌లోని దైవసన్నిధానం, శ్రీనగర్‌కాలనీలోని శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయంలను మూసివేశారు. సంప్రోక్షణానంతరం ఆలయాలు తెరుచుకోనున్నాయి.



సంపూర్ణ చంద్ర గ్రహణం కారణంగా మూసివేసిన శ్రీఉజ్జయినీ మహాకాళీ అమ్మ వారి ఆలయం

# ముగ్ధమనోహరం కూచిపూడి రంగప్రవేశం



**రవీంద్రభారతి, సెప్టెంబరు 7 ప్రభాతవార్త :** ప్రఖ్యాత నాట్యగురువు కె.సంధ్యారాణి శిష్యులు ఓగిరాల హారిణి రాజ్యలక్ష్మి, ఎం.శరణ్యశ్రీ ద్వయం కూచిపూడి రంగ ప్రవేశం ముగ్ధమనోహరంగా సాగింది. ఆదివారం రాత్రి నర్తనం ఆర్ట్స్ అసోసియేషన్ నిర్వహణ, సంస్థ వ్యవస్థాపకురాలు నాట్యాచారిణి సంధ్యారాణి పర్యవేక్షణలో రవీంద్రభారతి ప్రధాన మందిరంలో జరిగిన ఈ ఇరువురి కూచిరంగ ప్రవేశం ముందుగా మోహన కళ్యాణిరాగం ఆదితాళంలో విఘ్నేశ్వరస్తుతి ధతం భజమి అంశంతో గణపతి ప్రార్థిస్తూ అన్నమయ్యకీర్తన కులకక నడవరో; హరహరహర శంభో కీర్తన; దుర్గా తరంగం; ప్రహ్లాద పట్టాభిషేకం శబ్దం; యహీ మాధవ అష్టపది; చివరిగా ఆదితాళంలో తిల్లానా అంశాలను అద్భుత శృతి లయబద్ధంగా హావ భావాలతో నాట్యవిన్యాసం కావిస్తూ విచ్చేసిన అశేష ప్రేక్షకులను మంత్రముగ్ధలను చేశారు. గురువు కె.సంధ్యారాణి నట్టువాంగం, ఐ.స్వేతాప్రసాద్ గాత్రం, ఐ.వి. ణుకా ప్రసాద్ మృదంగం, ఉమా వెంకటేశ్వర్లు వేణువు, కె.సాయికుమార్ వయోలిన్‌తో అద్భుత వాద్యసహకారం అందించి ప్రదర్శనను మరింత రక్తికట్టించారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా విచ్చేసిన ప్రముఖులు డా. మామిడి హరికృష్ణ, డా. భాగవతుల సేతురాం, డా. వేదాంతం రామలింగశాస్త్రి, జొన్నవిత్తుల రామలింగేశ్వరరావు, డా. ఆర్.ప్రసన్నరాణి, గురువు కె.సంధ్యారాణిలు రంగప్రవేశం కావించి కూచిపూడి ద్వయం హారిణి రాజ్యలక్ష్మి, ఎం.శరణ్యశ్రీలకు శుభాశీస్సులందజేశారు.

ఆదివారం ట్యాంక్‌బండ్ వద్ద నిమజ్జన కోలాహల దృశ్యం



## మొత్తం విగ్రహాలు 3.3 లక్షలు

### రెండో రోజూ కొనసాగిన నిమజ్జనాలు
### నెక్లెస్ రోడ్డులోనూ రద్దీ
### ట్యాంక్‌బండ్‌పై తొలగిన ఆంక్షలు

**హైదరాబాద్, సెప్టెంబరు7 ప్రభాతవార్త:** నగరంలో రెండో రోజు గణేశ్ నిమజ్జనాలు సందడిగా కొనసాగాయి. ఆదివారం సాయంత్రం వరకు నిమజ్జన ఘట్టం కొనసాగింది. ప్రతియేటా మధ్యాహ్నాం వరకు పూర్తయ్యే గణనాథుల నిమజ్జన ఘట్టం ఈసారి సాయంత్రం వరకు కొనసాగింది. జిహెచ్ఎంసి పరిధిలో ఇప్పటి వరకు 3 లక్షల 3వేల విగ్రహాలను నిమజ్జనం చేసినట్లు అధి కారులు పేర్కొన్నారు. ఒకటిన్నర అడుగుల నఉంచి 3 అడుగుల వరకు ఉన్న 95వేల 782 విగ్రహాల నిమజ్జనం జరిగినట్లు తెలిపారు. మూడు అడుగుల కంటే ఎత్తున ఉన్న విగ్రహాలను కూడా గంగమ్మ ఒడికి చేర్చినట్లు తెలిపారు. ఈ సంవత్సరం గత సంవత్సరం కంటే ఎక్కువ విగ్రహాలు ప్రతిష్టించడంతో నిమజ్జనాలకు ఆలస్యం అవుతుందని అధికారులు తెలిపారు. సాయంత్రం 5 గంటలకు ట్యాంక్ బండ్‌లో నిమజ్జనాలను నిలిపివేసి తెలుగు తల్లి ఫ్లైఓవర్, సెక్రటేరియేట్, ట్యాంక్‌బండ్ వైపు రోడ్డును క్లియర్ చేశారు. రాత్రి వరకు కూడా ఖైరతాబాద్ ఫ్లై ఓవర్‌పై ఆంక్షలు కొనసాగాయి. విగ్రహాలన్నింటిని నెక్లెస్‌రోడ్డు వైపుకు మళ్లించారు. నెక్లెస్ రోడ్డుతో పాటు ఎన్టీఆర్‌మార్గ్‌లో నిమజ్జనాలను అధికారులు పూర్తి చేశారు.

**9 రోజుల్లో 20 వేల టన్నుల వ్యర్థాలు**

గణేశ్ నవరాత్రులు ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటి వరకు 11వేల 200 టన్నుల వ్యర్థాలను సేకరించారు. నగరంలో రోజుకు సగటున వెయ్యి టన్నుల వ్యర్థాల సేకరణ జరిగింది. సేకరించిన వ్యర్థాలను జవహర్‌నగర్‌లోని ప్రాసెసింగ్



వ్యర్థాలను తొలగిస్తున్న పారిశుద్ధ్య కార్మికులు

సెంటర్‌కు తరలించారు. నిమజ్జన పాయింట్లు, ఊరేగింపు మార్గాలలో వ్యర్థాల తొలగింపును వేగవంతం చేసినట్లు జిహెచ్ఎంసి కమిషనర్ పేర్కొన్నారు. కాగా, శనివారం, ఆదివారాల్లో నిమజ్జనాల సందర్భంగా వెలువడిన వ్యర్థాల సేకరణ ఇంకా పూర్తికాలేదు. కలర్ పేపర్ షాట్స్ వినియోగించవద్దని జిహెచ్ఎంసి కమిషనర్ కోరినా.. భక్తులు పెద్దగా పట్టించుకోలేదు. రోడ్ల నిండా ఆ వ్యర్థాలే పోగయ్యాయి. వాటిని తొలగించేందుకు పారిశుభ్య కార్మికులు రేయింబవళ్లు పనులు చేస్తున్నారు. పారిశుధ్యంకు ప్రాధాన్యతనిస్తూ 15వేల మంది సిబ్బంది పనిచేశారని కమిషనర్ పేర్కొన్నారు.

## సందర్భం ఏదైనా..
# శాంతిభద్రతల్లో నం.1

### ఫలించిన నగర కొత్వాల్ సి.వి.ఆనంద్ వ్యూహం
### నగరంలో ప్రశాంతంగా ముగిసిన గణేష్ నిమజ్జనం
### ఆధునిక టెక్నాలజీ వినియోగం..
### తొమ్మిది డ్రోన్‌లతో శోభాయాత్ర క్షణ క్షణం వీక్షణ



**హైదరాబాద్, సెప్టెంబరు 7, ప్రభాతవార్త:** సందర్భం ఏదైనా శాంతిభద్రతల్లో నం.1 అని అనిపించుకుంటున్నారు హైదరాబాద్ పోలీసులు. తమదైన వ్యూహరచనతో ఉత్సవాలలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా దూసుకుపోతున్నారు. కోట్లాది జనాభా.. వేలాది విగ్రహాలు.. ట్యాంక్ బండ్ పరిసరాలకు విచ్చేసే లక్షలాది సందర్శకులకు చిన్న ఆటంకం కలగకుండా గణేష్ నిమజ్జనాన్ని విజయవంతంగా పూర్తిచేసిన ఘనత సిపి సి.వి.ఆనంద్ సొంతం. గత అనుభవాలు.. ఆధునిక టెక్నాలజీ వినియోగం.. శోభాయత్రను విజయవంతంగా సాగర తీరానికి చేర్చింది.

వినాయక ఉత్సవాలు ప్రారంభమైనప్పటీ నుంచి నగరంలో సుమారు 30 వేల మంది పోలీసు సిబ్బందితో పటిష్టమైన నిఘా వ్యవస్థను ఏర్పాటు చేసి ఎలాంటి అవాంఛనీయ కార్యకలాపాలకు తావు లేకుండా కార్యచరణ రూపొందించి విజయం సాధించారు. ఆన్‌లైన్‌లో నమోదైన విగ్రహాలకు జియో ట్యాగింగ్ విధానం ద్వారా మార్గదర్శకత్వం చేస్తూ, 9 ఆధునాతన డ్రోన్‌లతో శోభాయాత్ర ఊరేగింపును వీక్షించారు. అలాగే టీజీఐసీసీసీ నుంచి సీపీ సి.వి.ఆనంద్ భద్రతా ఏర్పాట్లను పరిశీలించడంతో పాటు ఫీల్డ్‌లో ఉన్న అధికారులకు దిశానిర్దేశం చేశారు. ప్రణాళికలో భాగంగా ముందస్తుగా సున్నితమైన ప్రాంతాలలో అల్లర్లు జరగకుండా పోలీసు సిబ్బందితో కవాతు నిర్వహించారు. ముఖ్యంగా ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు, వాహనదారుల సహకరంతో ఎక్కడా ట్రాఫిక్ సమస్యలు ఉత్పన్నం అవ్వలేదు. టిజిఐసిసిసి మల్టీ ఏజెన్సీ వార్ రూమ్‌లో అన్ని శాఖల అధికారులు కలిసికట్టుగా పనిచేస్తూ, సమస్యలను పరిష్కరించి, నిమజ్జనానికి ఎలాంటి ఆటంకాలు లేకుండా నిర్వహించారు.

నిమజ్జనం ప్రశాంతంగా పూర్తి చేయడానికి పోలీసులు రెండు రోజులు నిద్ర లేకుండా పనిచేశారు. 9 డ్రోన్లు, 35 హైరైజ్ భవనాలపై కెమెరాలను ఉపయోగించి నిఘా పెట్టామని సిపి తెలిపారు. ఖైరతాబాద్ గణేశ్ ఉత్సవ సమితి సభ్యుల సహకారంతో నిమజ్జనం ముందుగానే పూర్తయింది. సెంట్రల్ జోన్ పోలీసులు, జీహెచ్ఎంసీ, రెవెన్యూ, విద్యుత్, ఆర్‌టిఎ, హెచ్ఎండిఎ వంటి వివిధ ప్రభుత్వ శాఖల అధికారుల మధ్య సమన్వయం వల్ల నిమజ్జనం విజయవంతమైంది. నిమజ్జన ఊరేగింపులో చిన్నపాటి గొడవలకు సంబంధించి 5 కేసులు నమోదయ్యాయి. అలాగే, మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన 1070 మందిని, పిక్ పాకెటింగ్ కేసుల్లో మరికొందరిని పోలీసులు పట్టుకున్నారు. గత ఏడాదితో పోలిస్తే ఈసారి నేరాల సంఖ్య తగ్గిందని కమిషనర్ పేర్కొన్నారు. ముఖ్యంగా మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతిక టెక్నాలజీ వినియోగించి వినాయక ఉత్సవాలను వైభవంగా పూర్తి చేయగలిగారు. గణేష్ నిమజ్జనంతో పాటు మిలాద్ ఉన్ నబీ పండగలు ఒకే రోజు రావడంతో ఎలాంటి మతపరమైన అల్లర్లు జరగకుండా ముస్లిం మత పెద్దలతో సంప్రదింపులు జరిపి ఊరేగింపు కార్యక్రమాన్ని ఈ నెల 14కు మర్పించారు. దాదాపు 40 గంటల పాటు అవిశ్రాంతంగా కృషి చేసిన పోలీసు సిబ్బంది, అధికారులందరికీ ఆనంద్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



నిమజ్జనోత్సవం అనంతరం మీడియాతో మాట్లాడుతున్న సిపి ఆనంద్

## ప్రజా సహకారంతోనే గట్టెక్కాం

◆ విగ్రహాల ఎత్తు ఎక్కువగా ఉండడం వలన శోభాయాత్ర ఆలస్యం

◆ మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన 1070 మందిపై కేసులు : సిపి

**హైదరాబాద్, సెప్టెంబరు 7, ప్రభాతవార్త:** నగరంలో వినాయక నిమజ్జనం ప్రశాంతంగా జరిగిందని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సి.వి.ఆనంద్ తెలిపారు. చిన్న, చితక అల్లర్లమినహా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా రచించిన ఫలితాలు సత్ఫలితాన్ని ఇచ్చాయన్నారు. గణేశ్ విగ్రహాల ప్రధాన నిమజ్జనం సందర్భంగా ఆదివారం తెలుగు తల్లి ఫ్లై ఓవర్ వద్ద సీపీ సి.వి.ఆనంద్ మీడియాతో మాట్లాడుతూ..గణేశ్ నిమజ్జన శోభాయాత్ర దాదాపు 40 గంటల పాటు కొనసాగిందన్నారు. ఆన్ లైన్ ప్రక్రియ ద్వారా హైదరాబాదు సిటీలో 12030 విగ్రహాలు నమోదయ్యాయని తెలిపారు. వీటిలో ప్రదాన నిమజ్జనానికి ముందురోజుల్లో 7330 విగ్రహాలు నిమజ్జనము చేశారని, మిగతా 4,700 విగ్రహాలు ప్రధాన నిమజ్జన కార్యక్రమములో నిమజ్జనము చేశారని వివరించారు. వినాయక ఉత్సవాలు ప్రారంభమైన మూడవ రోజు నుండి 11వ రోజు వరకు మొత్తం 1,40,000 గణేశ్ విగ్రహాలను నిమజ్జనం చేసినట్లు జీహెచ్ఎంసీ అధికారులు తెలిపారు. ఇందులో 1,20,000 విగ్రహాలు బేబీ పాండ్స్, ఇతర చిన్న చెరువుల్లో నిమజ్జనమయ్యాయని అధికారులు చెప్పినట్లు పేర్కొన్నారు.

**చివరి రెండు రోజులు నిద్రలేకుండా పనిచేశాం**

ఈ సారి కొన్ని విగ్రహాల ఎత్తు 40 అడుగుల కంటే ఎక్కువగా ఉండడం వల్ల శోభాయాత్ర కొంత ఆలస్యమైందని సీపీ అన్నారు. నిమజ్జనం ప్రశాంతంగా పూర్తి చేయడానికి పోలీసులు రెండు రోజులు నిద్ర లేకుండా పనిచేశారని, 9 డ్రోన్లు, 35 హైరైజ్ భవనాలపై కెమెరాలను అమర్చారు.

## శోభాయాత్ర డ్యూటీకి వెళ్లి.. మృత్యువాత

### టస్కర్ ఢీకొట్టి పారిశుద్ధ్య కార్మికురాలు మృతి

**అఫ్జల్‌గంజ్, సెప్టెంబరు 7 ప్రభాతవార్త:** గణేశ్ శోభాయాత్ర సందర్భంగా పారిశుద్ధ్యం విధులకు వెళ్లి రోడ్డు ప్రమాదంలో మృత్యువాతకు గురైన ఓ కార్మికురాలి ఉందతమిది. పోలీసుల కథనం ప్రకారం.. గుడిమల్కాపూర్ ప్రాంతానికి చెందిన రేణుక గత 15 సంవత్సరాలుగా జిహెచ్ ఎంసిలో పారిశుద్ధ్య కార్మికురాలుగా పనిచేస్తోంది. వినాయక శోభ యాత్రలో భాగంగా ట్యాంక్‌బండ్ జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయం సమీపంలో విధులను నిర్వహించటానికి వెళ్లింది. ఆసమయంలో బషీర్ బాగ్ లిబర్టీ రోడ్డు దాటుతుండగా టస్కర్ వాహనం ఆమెను ఢీకొట్టింది. తీవ్రంగా గాయాలవడంతో తోటి కార్మికులు సమీపంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మరణించింది. పోస్టుమార్టం నిమిత్తం మృత దేహాన్ని ఉస్మానియా మార్చురీకి తరలించారు. కేసు నమోదు చేసిన పోలీసులు ప్రమాదానికి కారకుడైన డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు.



రేణుక మృతదేహం

## వినాయకుని ఊరేగింపులో నృత్యం చేస్తూ.. కానిస్టేబుల్ మృతి

**హైదరాబాద్, సెప్టెంబరు 7, ప్రభాతవార్త:** వినాయకుడి ఊరేగింపులో అపశృతి చోటుచేసుకుంది. నిమజ్జనం వేళ డ్యాన్స్ చేస్తూ గుండెపోటుతో ఓ కానిస్టేబుల్ మృతిచెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఘట్‌కేసర్ ట్రాఫిక్ పోలీసు స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న కె.డేవిడ్(31) అనే కానిస్టేబుల్ మల్కాజిగిరిలో నివాసం ఉంటున్నారు. ఆదివారం తెల్లవారుజామున వినాయకుడి ఊరేగింపులో పాల్గొన్న డేవిడ్ డ్యాన్స్ చేస్తూ ఒక్కసారిగా కుప్పకూలాడు. గమనించిన స్థానికులు వెంటనే ఆయనను స్థానిక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో అనంతరం గాంధీ ఆసుపత్రికి తరలించారు. దీంతో పరిశీలించిన వైద్యులు డేవిడ్ అప్పటికే మృతి చెందినట్లు చెప్పారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు మల్కాజిగిరి పోలీసులు తెలిపారు.



మృతిచెందిన డేవిడ్

## బిసిలంతా సంఘటితమై ఉద్యమించాలి

**శేరిలింగంపల్లి, సెప్టెంబరు 7 ప్రభాతవార్త :** పార్టీలకు అతీతంగా బీసీలంతా సంఘటితమై రాజ్యాధికారం దిశగా ఉద్యమించాల్సిన అవసరం ఉందని బీసీ ఉద్యమ నేత ఆర్ కృష్ణయ్య తనయుడు డాక్టర్ అరుణ్ అన్నారు. శేరిలింగంపల్లి డివిజన్‌లోని దూబే కాలనీ నిరూప బ్యాంకెట్ హాల్‌లో బిసి ఐక్యవేదిక రాష్ట్ర అద్యక్షులు భేరి రామచందర్ యాదవ్ అధ్యక్ష్యతన జరిగింది.



బిసి సంఘాల ఐక్యవేదిక సమావేశంలో పాల్గొన్న నేతలు

# కీలక దశకు ఓల్డ్‌సిటీ మెట్రో రోడ్ విస్తరణ పనులు

### రోడ్డు విస్తరణకు 886 ఆస్తుల గుర్తింపు
### ఇప్పటి వరకు 550 ఆస్తుల కూల్చివేతలు పూర్తి
### ప్రభావిత ఆస్తుల యజమానులకు రూ.433 కోట్ల నష్టపరిహారం చెల్లింపు

**హైదరాబాద్, సెప్టెంబరు 7 ప్రభాతవార్త:** పాతనగరం మెట్రో రోడ్ విస్తరణ పనులు కీలక దశకు చేరుకుంది. మెట్రో రైల్ కారిడార్ నిర్మాణ పనులు ప్రారంభించడానికి అవసరమైన రైట్ అఫ్ వే లభించే కీలక దశకు చేరుకున్నాయని హైదరాబాద్ ఎయిర్ పోర్ట్ మెట్రో లిమిటెడ్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి వెల్లడించారు. మొత్తం ఏడున్నర కిలోమీటర్ల ఈ కారిడార్‌లో ప్రభావిత ఆస్తుల స్వాధీనం, వాటి కూల్చివేతలు రోడ్డు విస్తరణ పనులు రైట్ ఆఫ్ వేకు సరిపడేదశకు వచ్చాయని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు విస్తరణ పనులు శరవేగంగా చేస్తున్నామని, వీలైనంత త్వరగా పాత నగరం ప్రజల చిరకాల స్వప్నమైన మెట్రో రైల్ పట్టాలెక్కించడానికి శాయశక్తులా కృషి చేస్తున్నామని ఆయన చెప్పారు. మొదట్లో ప్రభావిత ఆస్తుల సంఖ్య 1100 గా అంచనా వేసినప్పటికీ, వినూత్న ఇంజినీరింగ్ పరిష్కారాలను అమలు చేయడం వల్ల వాటి సంఖ్య ఇప్పుడు 886కి వచ్చిందని ఆయన వెల్లడించారు. ఇప్పటికే దాదాపు 550 పైగా ఆస్తుల కూల్చివేతలు పూర్తవుతున్నాయని, మిగతా ఆస్తులను కూడా విస్తరణకు అనువుగా కూల్చివేసే పనులు జరుగుతున్నట్టు మెట్రో ఎండీ తెలిపారు. ప్రభావిత ఆస్తులకు సంబంధించిన యజమానులకు ఇప్పటి వరకు రు.433 కోట్ల నష్టపరిహారం చెల్లించినట్టు చెప్పారు. మధ్యలో వర్షాలు, అనేక పండుగలు, మొహర్రం వంటి సందర్భాలలో కూడా స్థానికులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పనులు నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. ప్రభావిత ఆస్తులకు సంబంధించిన సంక్లిష్టమైన నిర్ణయాలు తీసుకున్నారు.



పాతనగరంలో మెట్రో నిర్మాణం కోసం రోడ్డు విస్తరణ పనులను చేపడుతున్న దృశ్యం

# మూడు రోజులు నీళ్లుండవ్

### గోదావరి వాటర్ ప్రాజెక్ట్ పనులతో సరఫరా బంద్
### రేపటి నుంచి 22 డివిజన్లలోనిలిపివేత

**హైదరాబాద్, సెప్టెంబరు 7, ప్రభాతవార్త :** నగరంలో ఈనెల 9వ తేదీ ఉదయం 6 గంటల నుంచి 11వ తేదీ ఉదయం 6 గంటల వరకు నగరంలోని పలు ప్రాంతాల్లో తాగునీటి సరఫరాలో అంతరాయం కలగ నుంది. గోదావరి డ్రింకింగ్ వాటర్ సప్లై ప్రాజెక్ట్ ఫేజ్-1 కింద 900 మిల్లీ మీటర్ల వ్యాసం గల వాల్వుల మార్పిడి పనులు చేపడుతున్న కారణంగా ఈ సమస్య తలెత్తింది. అలాగే ముర్మూర్, మల్లారం, కొండపాక పంపింగ్ స్టేషన్లలో మరమ్మతులు కూడా జరగనున్నాయి. ఈ మరమ్మతుల కారణంగా డివిజన్-6 పరిధిలోని ఎస్ఆర్‌నగర్, సనత్‌నగర్, బోరబండ, ఎర్రగడ్డ, బంజారాహిల్స్, సోమాజిగూడ, ఫతేనగర్, జూబ్లీహిల్స్, డివిజన్-7 పరిధి లో లాలాపేట, తార్నాకలో కొంత భాగం, డివిజన్-9 పరిధిలో కూకట్‌పల్లి, భాగ్యనగర్, మోతీనగర్, కెపిహెచ్‌బి, బాలాజీనగర్, డివజి న్-12 పరిధిలో చింతల్, సుచిత్ర, షాపూర్‌నగర్, సూరారం, గాజుల రామారం, జగద్గిరి గుట్ట, డివిజన్-8 పరిధిలో అల్వాల్, మచ్చబొల్లారం, యాప్రాల్, గౌతమ్‌నగర్, మౌలాలి రిజర్వాయల్ పరిసరాలు, డివిజన్-14 పరిధిలో కాప్రా, చర్లపల్లి, రాధికా, కైలాసగిరి, మల్లాపూర్, డివిజన్-15 పరిధిలో కొండాపూర్, మాధాపూర్, గచ్చిబౌలి, నల్లగండ్ల కొంత భాగం, తదితరాల్లో నిలిపివేస్తారు.

# శివారులే వారికి అడ్డా

### మాదక ద్రవ్యాల తయారీని అడ్డుకోవడంలో నిఘా వైఫల్యం
### అరకొర దాడులతో సరిపెడుతున్న పోలీసులు
### గోవాకు చెందిన నిందితుల నుంచి 23.98 గ్రాముల కొకైన్ స్వాధీనం

**పేట్ బషీరాబాద్/హైదరాబాద్, సెప్టెంబరు 7, ప్రభాతవార్త:** అడ్డదారిలో డబ్బు సంపాదనకు మాదక ద్రవ్యాల విక్రయాలే ఈజీ మార్గంగా కేటుగాళ్లు రెచ్చిపోతున్నారు. ఇందుకు నగర శివారులను అడ్డగా మార్చేస్తున్నారు. దీర్ఘకాలంగా నగరంలో డ్రగ్స్ వ్యవహారానికి సంబంధించి ఎక్కడో ఒక్క చోట తరుచు కలకలం రేగుతూనే ఉంది. తాజాగా గోవా నుండి హైదరాబాద్‌కు కొకైన్ మాదక ద్రవ్యాన్ని తీసుకువచ్చిన ఓ వ్యక్తిని ఆదివారం మేడ్చల్ టాస్క్ ఫోర్స్ బృందం అరెస్టు చేశారు. నిందితుని నుండి 23.98 గ్రాముల కొకైన్ స్వాధీనం చేసుకున్నట్లు మేడ్చల్ జిల్లా ఎక్సైజ్ అధికారి షేక్ ఫయాజుద్దీన్ తెలిపారు. అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరిటెండెంట్ కె. మాధవయ్య పర్యవేక్షణలో సీఐ నర్సిరెడ్డి, ఎస్సై పవన్ కుమార్ రెడ్డి, సిబ్బంది వెంకటేశ్వరరావు, సల్తార్, సంజయ్, మునాఫ్, తేజలు బాలానగర్ వై జంక్షన్ వద్ద కాపుకాచి గోవాలోని మపూస ప్రాంతానికి చెందిన సంతోష్ జాదవ్ (43) అనే నిందితుని గుర్తించి సోదా చేసి, కొకైన్‌ను, చరవాణిని స్వాధీనం చేసుకుని అరెస్టు చేసినట్లు తెలిపారు. కాగా నిందితుడు మూడు నెలల క్రితం ఎన్ఫోర్స్మెంట్ అధికారులు బేగంపేట వద్ద స్వాధీనం చేసుకున్న 19 గ్రాముల కొకైన్ కేసులో రెండవ నియమితుడిగా ఉండగా అప్పటినుండి అతడు పరారిలో ఉన్నాడు. నిందితుని వద్దనుండి స్వాధీనం చేసుకున్న చరవాణి విలువ సుమారు మూడు లక్షల రూపాయలు ఉంటుందని మేడ్చల్ జిల్లా ఎక్సైజ్ అధికారి షేక్ ఫయాజుద్దీన్ తెలిపారు.



కేసు వివరాలు మీడియాకు వివరిస్తున్న పోలీసులు

**కట్టడిలో నిఘా వైఫల్యం**

నగర శివారు పారిశ్రామికవాడల్లో డ్రగ్స్ తయారీని కనిపెట్టడంతో నార్కోటిక్, స్పెషల్ పోలీసులు విఫలమవుతున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వందలాది ఫార్మా, లేబొరేటరీలపై పోలీసుల నిఘా వర్గాల ఫోకస్ తగ్గడంతో డ్రగ్స్ తయారీ విచ్చలవిడిగా సాగుతోంది. శనివారం చర్లపల్లి పారిశ్రామికవాడలో డ్రగ్స్ తయారీ కంపెనీపై ముంబై పోలీసులు దాడిచేసి కోట్ల విలువగల డ్రగ్స్ ముడిసరుకులను పట్టుకోవడం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. నాచారం పారిశ్రామికవాడలో ఇప్పటికే పలుమార్లు డ్రగ్స్ తయారీ కంపెనీల బాగోతం బట్టబయలయింది. గతంలో ఓ కెమికల్ ఫ్యాక్టరీలో మాదకద్రవ్యాలు తయారు చేస్తున్న ముఠా గుట్టును రట్టు చేశారు ముగ్గురు నిందితులను అరెస్టు చేసి రూ.30లోల విలువైన 53 గ్రాముల నార్కోటిక్ డ్రగ్స్, నార్కోటిక్ లిక్విడ్, ఎల్ఎస్‌డి బ్లాట్1, కొకైన్ క్యాప్సూల్స్, హైడ్రోక్లోరైడ్ స్వాధీనం చేసుకున్నారు.

## ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు



**జిల్లేడుచౌదరిగూడెం, సెప్టెంబర్7, ప్రభాతవార్త:** గ్రామంలో అర్హులైన ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మలను మంజూరు చేస్తుందని తుమ్మలపల్లి మాజీ ఎంపిటిసి రజిత వెంకటయ్య అన్నారు. ఆదివారం గ్రామంలోని చాకలి భారతమ్మ ఇళ్లు నిర్మాణం స్లాబు పనులను ఆమె ప్రారంబించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల అభ్యున్నతి కోసం పనిచేస్తుందని అన్నారు. గ్రామంలో గల పేద, నిరుపేద ప్రజలను తీర్చి దిద్దేందుకు ఎంతో దృఢ సంకల్పంతో ముందుకు వెల్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అనేక నూతన పథకాలు అమలు పరిచినట్లు వివరించారు. రాబోయో రోజుల్లో మరిన్ని కొత్త పథకాలను అమలు చేసి ప్రజలకు చేరవేయనున్నట్లు ఆమె తెలిపారు. కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు బాలయ్య, హర్షద్, రవి, కొమురయ్య, ఫయజ్ పాల్గొన్నారు.

## నేడు అఖిల పక్ష పార్టీల సమావేశం

**జిల్లేడుచౌదరిగూడెం, సెప్టెంబరు7, ప్రభాతవార్త:** జిల్లెడుచౌదరిగూడ మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో సోమవారం అఖిల పక్ష పార్టీల సమావేశాన్ని నిర్వహించనున్నట్లు ఎంపిడిఓ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. ఓటరు లీస్టు, వార్డుల ఏర్పాటుపై ఏవైన అభ్యంతరాలు ఉంటే ఆయా రాజకీయ పార్టీల నాయకులు తెలిజేయాలని ఆయన సూచించారు. సమావేశం ఉదయం 11:30గంటలకు ప్రారంభ మవుతుందని ఆయన పెర్కొన్నారు. ఈ సమావేశానికి మండలం లోని అన్ని రాజకీయ పార్టీల అధ్యక్ష, కార్యదర్శులు హాజరు కావాలని ఆయన కోరారు.

## మనస్తాపంతో దంపతుల ఆత్మహత్య

**యాలాల, సెప్టెంబరు 7, ప్రభాతవార్త :**

ఆర్థిక ఇబ్బందులు, కుటుంబ కలహాలతో దంపతులు ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఇది. వికారాబాద్ జిల్లా యాలాల మండలం రాస్నం గ్రామానికి చెందిన మంచన్‌పల్లి శ్రీనివాస్‌రెడ్డి (58), ఆయన సతీమణి భాగ్యమ్మ (56) కొంతకాలంగా కుటుంబ కలహాలతో మనస్తాపానికి గురవుతున్నారు. శనివారం అర్ధరాత్రి శ్రీనివాస్‌రెడ్డి ఇంట్లో ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఇది గమనించిన భార్య భాగ్యమ్మ సమీపంలోకి చెర్వు కాల్వలో దూకి ఆత్మహత్య చేసుకుంది. ఆదివారం ఉదయం చేపలు పట్టేందుకు వెళ్లిన మత్స్యకారులు కాల్వలో పడివున్న భాగ్యమ్మ మృతదేహాన్ని చూసి గ్రామస్తులకు సమాచారం ఇచ్చారు. ఈ మేరకు మృతదేహాలు యాలాల పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం తాండూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఎస్సై విఠల్ నేతృత్వంలో కేసు నమోదు చేసుకున్నారు. ఇలా ఉండగా మృతులకు పెళ్లిడుకు వచ్చిన ఇద్దరు కుమారులు ఉన్నారు. ఒకే కుటుంబంలో దంపతులు ఆత్మహత్య చేసుకోవడంతో రాస్నంలో విషాద ఛాయలు అలముకున్నాయి.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



**మర్పల్లి సెప్టెంబర్ 7 ప్రభాతవార్త :** మర్పల్లి మండల కేంద్రానికి చెందిన పులుమద్ది చెంద్రయ్య అనారోగ్యంతో శనివారం నాడు మృతి చెందగా విషం తెలుసుకున్న మండల కాంగ్రేస్ నాయకులు మదుగు రామేశ్వర్ వారి అనుచరులతో కలసి మృతుడి కుటుంభాన్నిసందర్శించి అంతక్రియలకుగాను 5000వేల ఆర్థిక సహాయం అందించారు. కుటుంబ సభులను పరమర్శించారు. వీరి వెంట గొల్ల అడివయ్య, వసంతు, రవెంద్రారెడ్డి, వెంకటేశం, రంజీతులు పలువురు ఉన్నారు.

## రోడ్లా డంపింగ్ యార్డు లా ?

**ఆరుట్లలో ఎక్కడ చెత్త అక్కడే.**



**మంచాల సెప్టెంబర్7ప్రభాతవార్త :** మంచాల మండలం మేజర్ గ్రామపంచాయతీ అయిన ఆరుట్లలో ఎక్కడ చూసినా డంపింగ్ యార్డ్ ని తలపిస్తుంది. వర్షాకాలం విష జ్వరాలు ప్రబలే అవకాశం ఉంది. చెత్త ఎరి వేతలో గ్రామపంచాయతీ అధికారులు విఫలమయ్యారని గ్రామస్తులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఎప్పటికప్పుడు చెత్తను ఏరివేసి గ్రామంలోని రోడ్లను శుభ్రపరచాలని స్థానికులు కోరుతున్నారు. ఆరుట్ల గ్రామంలో రెండు సంవత్సరాల నుంచి దోమల నివారణ చర్యలు లేవని గ్రామస్తులు చెబుతున్నారు. మేజర్ గ్రామపంచాయతీ అయిన ఆరుట్లలోనే ఇలా ఉంటే మండలంలోని కొన్ని తండాల పరిస్థితి ఏంటని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## చీర్యాల ఆలయం మూసివేత



కీసర, సెప్టెంబరు7, ప్రభాతవార్త: సంపూర్ణ చంద్రగ్రహణం సందర్బంగా ఆదివారం శ్రీశ్రీశ్రీ చీర్యాల లక్ష్మీనృసింహ్మ స్వామి ఆలయాన్ని మూసివేసినట్లు ఆలయ చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం మద్నాహ్నం 1 గంటలకు ఆలయం మూసివేసి తిరిగి 1 నెల 8వ తేదీ ఉదయం 4 గంటల వరకు తాత్కాలికంగా మూసివేయడం జరిగిందన్నారు. సోమవారం ఉదయం 4 గంటల నుండి 6 గంటల వరకు స్వామి వారికి సంప్రోక్షణ, అభిషేకాలు జరుగుతాయని తెలిపారు. 6.30 నిమిషాల నుండి భక్తులకు స్వామివారి దర్శనం ఉంటుందన్నారు. ఈ విషయాన్ని భక్తులు గమనించాలని విజ్ఞప్తి చేశారు.

## 2 లక్షల 35 వేలు ధర పలికిన వినాయడి లడ్డూ

**ఘట్‌కేసర్‌రూరల్, సెప్టెంబర్7, ప్రభాతవార్త:** అన్నోజిగూడ సూర్య యూత్ అసోసియేషన్ జరిగిన గణేశ్ నిమజ్జనోత్సవంలో భాగంగా లడ్డూ ధర వేలం పాటలో 2 లక్షల 35 వేల రూపాయలు పలికింది. శనివారం రాత్రి జరిగిన గణేశుడి వేలం పాటలో మాజీ మున్సిపల్ సోదరుడు బోయపల్లి సత్తిరెడ్డితిరుమలత దంపతులు పాల్గొని లడ్డూను 2 లక్షల 35 వేల రూపాయలకు కొనుగోలు చేసినట్లు తెలిపారు. గణేశుడి పూలు, పండ్లను వేలం పాటలో 28 వేల రూపాయలకు అల్వాల దర్శన్ దక్కించుకున్నట్లు తెలిపారు. ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించిన వినాయకుడి నిమజ్జన శోభాయాత్ర కన్నుల పండుగగా జరిగింది. ఈ కార్యక్రమంలో పోచారం మాజీ మున్సిపల్ చైర్మన్ బి. కొండల్ రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నానావత్ రెడ్యానాయక్, నాయకులు నల్లవెల్లి శేఖర్ ముదిరాజ్, మాజీ సర్పంచ్ చిన్న నర్సింహులు గౌడ్, బి. జగన్‌మోహన్ రెడ్డి, యాంజాల బాస్కర్ గౌడ్, కేఎం. రెడ్డి. జితేందర్‌నాయక్, రమేశ్ ముదిరాజ్, నానావత్ బిక్కునాయక్, బాలగోని శంకర్ గౌడ్, రాధారపు శ్రీశైలం, యాదగిరి, ధర్నబోయిన శ్రీనివాస్ ముదిరాజ్, జంగయ్య యాదవ్, అసోసియేషన్ అధ్యక్షుడు బోయపల్లి రాజేశ్వర్‌రెడ్డి, యాంజాలశివ, బాత్కులశ్రీకాంత్ పాల్గొన్నారు.



వినాయకుడి లడ్డూను వేలంపాటలో లక్షల 35వేలకు దక్కించుకున్న సత్తిరెడ్డి కుటుంబసభ్యులకు అందజేస్తున్న యువజన సంఘం సభ్యులు.

## వ్యాధులు ప్రబలకుండా అప్రమత్తంగా ఉండాలి..



**దుద్యాల్, సెప్టెంబర్7, ప్రభాతవార్త:** మండల పరిధిలోని పోలేపల్లి గ్రామంలో సిగ్నల్ వ్యాధులు ఎక్కువగా సంక్రమిస్తున్న తరుణంలో మూడు రోజులుగా గ్రామంలో మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు హకీంపేట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ వందన రాజన్, దుద్యాల డాక్టర్ విద్య తెలిపారు. ఆదివారం గ్రామపంచాయతీ కార్యాలయంలో మెడికల్ క్యాంపు నిర్వహించి, గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో జ్వరం, జలుబు, దగ్గు, టైఫాయిడ్ వంటి వివిధ రకాల అనారోగ్య సమస్యలకు సంబంధించిన కేసులు అధికంగా నమోదు కావడంతో అప్రమత్తమై ఇక్కడ మెడికల్ క్యాంపు నిర్వహించినట్లు తెలిపారు. అనారోగ్య లక్షణాలు కలిగిన వారు క్యాంపు దగ్గరకు వచ్చి వైద్య పరీక్షలు చేసుకున్నారని తెలిపారు. ఎక్కువ మందికి జ్వరం, జలుబు, దగ్గు వంటి సాధారణ లక్షణాలే ఉన్నాయని వారికి తగిన మెడిసిన్స్ అందించినట్లు తెలిపారు. ఈ మెడికల్ క్యాంపు సోమవారం మంగళవారం కూడా నిర్వహిస్తామన్నారు. గ్రామస్తులు వైద్యుల ు సంప్రదించి చికిత్స తీసుకోవాలని సూచించారు. అలాగే గ్రామంలో వీధుల గుండా దోమల నివారణ మందు ు పిచికారి చేయించారు. పరిసరాల ు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎక్కువ రోజులు నీరు నిల్వ ఉంచుకోరాదని గ్రామస్తులకు సూచించారు. కార్యక్రమంలో ఆశ కార్యకర్తలు, ఇతర మెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.

## నందిగామలో గుర్తుతెలియని శవం

**సెప్టెంబర్ 7 (ప్రభాతవార్త)నందిగామ** మండల కేంద్రంలోని నూజివీడు విత్తనాల కంపెనీ సమీపంలో పాత జాతీయ రహదారి పక్కన గుర్తుతెలియని వృద్ధుని శవం ఉన్నట్లు కనుగొన్నామని సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ తెలిపారు. ఈ సంఘటన విషయమై కేసు దర్యాప్తు జరుపుతున్నట్లు సర్కిల్ ఇన్స్పెక్టర్ తెలిపారు.

## జాతీయస్థాయి శిక్షణ కార్యక్రమానికి ఎంపికైన సింహాద్రినాయుడు



షాబాద్, సెప్టెంబరు 7, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విద్యా విభాగం వారు నిర్వహించిన బెస్ట్ ప్రాక్టీస్లో భాగంగా రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలం వెంకమ్మగూడ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సింహాద్రినాయుడు ఎంపికైనట్లు ఆదివారం ఆయన తెలిపారు. రాజస్థాన్లోని ఉదయ్పూర్లో గల సిసిఆర్టి సంస్థలో శిక్షణ తీసుకోవడానికి ఎంపిన చేసినట్లు తెలిపారు. పది రోజుల పాటు నూతన విద్యా విధానంలో క్రాఫ్స్, స్కిల్స్ అనే అంశంపైన శిక్షణ. ఓరియంటేషన్ కార్యక్రమానికి ఎంపిక కావడం పేర్లు షాబాద్ ఎంఈవో లక్ష్మన్నాయక్ హర్షం వ్యక చేశారు.

సింహాద్రినాయుడు

## శోభాయాత్రలో పాల్గొన్న ఎసిపి శ్రీకాంత్ గౌడ్

**నందిగామ వార్తఅప్డేట్..** నందిగామ మండల కేంద్రంలో శనివారం రాత్రి జరిగిన గణేష్ నిమర్జనోత్సవ శోభయాత్రలో శంషాబాద్ ఏసీపి శ్రీకాంత్ గౌడ్ పాల్గొన్నారు. వినాయకుని ఆశీస్సులతో అందరికీ మంచి జరగాలని, ప్రతి ఒక్కరూ సంస్కృతి సంప్రదాయాన్ని గౌరవించాలని, ప్రశాంతంగా నిమజ్జనం చేయాలని భక్తులకు సూచించారు. ఏసీబీ వెంట సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రసాద్, కాంగ్రెస్ నాయకులు ఎదిరే శ్రీకాంత్ గౌడ్, చించేటి కృష్ణ గౌడ్, శివగళ్ళ సుమన్, పిట్టల రాములు, రామచంద్రి, అంతయ్య పాల్గొన్నారు.



## ప్రమాదవశాత్తు ఆపరేటర్ మృతి



తలకొండపల్లి ఆగస్టు07, ప్రభాత వార్త ప్రమాదవశాత్తు ఆపరేటర్ మృతి చెందిన ఘటన తలకొండపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం ఉదయం చోటు చేసుకున్నది. ఎస్సై ఎ.శ్రీకాంత్ కథనం ప్రకారం ...తలకొండపల్లి గ్రామానికి చెందిన బాషామోని మహేష్ (25) గత నాలుగు సంవత్సరాల నుండి శ్రీ వెంకటేశ్వర మినరల్స్ కంపెనీ లో ఫోర్క్ లిఫ్ట్ ఆపరేటర్ గా పనిచేస్తున్నాడు. ఆదివారం కూడా విధుల్లో ఉండగా ఒక లారీ లో పౌడర్ ను లోడ్ చేసి తిరిగి వెనకకు వచ్చే క్రమంలో లారీ యొక్క డ్రైవర్ నిరక్ష ్యంగా ఎలాంటి జాగ్రత్తలు పాటించకుండా లారీని ముందుకు తీయగా ప్రమాదవశాత్తు ఫోర్క్ లిఫ్ట్ క్రింద మహేష్ పడిపోగా తలకు బలమైన రక్త గాయం అవడంతో అక్కడే మృతి చెందినాడు. సమాచారం అందుకున్న పోలీసులు.. ఘటనా స్థలాన్ని పరిశీలించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కల్వకుర్తి దవాఖానకు తరలించారు. నిరక్ష ్యంగా లారీ నడిపిన వెంకటేశ్వర్లు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించిన నాయకులు



**తలకొండపల్లి సెప్టెంబర్7,** ప్రభాతవార్తతలకొండపల్లి మండల పరిధిలోని చుక్కాపూర్ గ్రామానికి చెందిన కాలూరు రాములయ్య గత నెల 2న మృతి చెందాడు. ఆదివారం నాడు మృతుని కుటుంబ సభ్యులను పరమార్శించి రాములయ్య మృతి చెందడం బాధాకరమని సందర్భంగా వారు తెలిపారు. గ్రామానికి చెందిన ఎమిరెడ్డి పాండురంగారెడ్డి తల్లిదండ్రుల పేరుతో 5000, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దోకూరు ప్రభాకర్ రెడ్డి 3000, స్థానిక మాజీ సర్పంచ్ దాసరి కృష్ణమ్మ1000 చొప్పున మొత్తం తొమ్మిది వేల రూపాయలను మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు. మాజీ ఎంపీటీసీ దాసరి యాదయ్య, మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి నాయకులు కాలువ నరసింహ యాదయ్య రామచంద్రయ్య తదితరులున్నారు.

## బొజ్జ గణపయ్యలకు విద్యుత్ గండాలు

**దారి పొడవునా విద్యుత్ సమస్యలు..**
**చివరికి కిరీటాన్ని తొలగించాల్సిన పరిస్థితి..**
**గణపతుల సై తగ్గించాలని పోలీసులు, అధికారుల వినతి**
**నానా అవస్థలు పడ్డ విద్యుత్ శాఖ అధికారులు**

**షాద్‌నగర్, సెప్టెంబర్7, ప్రభాతవార్త:** గణపతి ఉత్సవాలు అనగానే యువకులు, పిల్లలు, మహిళలు అత్యంత ఉత్సాహంగా ముందుకు వస్తారు.. నిమజ్జనం రోజున మరింత హడావిడి చేస్తారు.. సంతోషంగా ఈలలు వేసుకుంటూ, నృత్యాలు చేసుకుంటూ గణపయ్యకు వీధి పొడవునా వీడ్కోలు చెబుతూ గంగమ్మ ఒడికి చేరుస్తారు.. కానీ ఈ గణపయ్య మాత్రం గంగమ్మ దగ్గరికి వెళ్లేందుకు నానా అవస్థలు పడాల్సి వచ్చింది. షాద్ నగర్ పట్టణంలోని కాలేజీ రోడ్ లో అత్యంత భారీగా ఏర్పాటు చేసిన వినాయకుని వద్ద పరిస్థితి ఇది.

అందరినీ ఆకట్టుకునేలా పట్టణంలో అత్యంత భారీగా ఈ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. కానీ మండపంలోంచి విగ్రహాన్ని బయటకు తీయడం, వాహనంలో ఎక్కించడం, దారి పొడవునా ఊరేగింపు విషయంలో చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చింది. కరెంటు వైర్లు దాటి వెళ్లడం పరీక్షగా మారింది. పలుచోట్ల విద్యుత్ అధికారులు రంగంలోకి దిగి విద్యుత్ సరఫరా తొలగించాల్సి వచ్చింది. విద్యుత్ వైర్లను కూడా తీయాల్సి వచ్చింది. ఇంత చేసి గణపయ్యను తీసుకువెళ్లడం తీవ్ర ఇబ్బందిగా మారడంతో చివరికి తలమీద కిరీటాన్ని కూడా తొలగించాల్సి వచ్చింది. గణపయ్య విగ్రహాన్ని ఖండం చేయడం చాలామంది భక్తులకు నచ్చలేదు. ఎట్టకేలకు నానా అవస్థలు పడి పోలీసులు, అధికారుల సహకారంతో నిర్వాహకులు గణపయ్యను నిమర్జనానికి తరలించి హమ్మయ్య అని ఊపిరి పీల్చుకున్నారు. ఉత్సవ కమిటీలు ఆలోచించాలి.. గణపతి విగ్రహాలను తీసుకువచ్చేటప్పుడే ఉత్సవ కమిటీ సభ్యులు ఆలోచించి నిర్ణయం తీసుకుంటే ఇలాంటి పరిస్థితి ఉండదని పోలీసులు, విద్యుత్ శాఖ అధికారులు, సామాన్య భక్తులు అంటున్నారు.

సైజు చిన్నగా ఉన్నప్పటికీ అందంగా, అద్భుతంగా తీర్చిదిద్దిన వినాయక విగ్రహాలు ఎన్నో మార్కెట్లోకి వస్తున్నాయి. భారీ విగ్రహాలు తెచ్చే సమయంలోను, నిమర్జన సమయంలోను అవస్థలు పడే కంటే చిన్న విగ్రహాలు చేస్తే ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిమర్జనం చేసేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. ఇకపోతే ఇలాంటి భారీ వినాయకులను తరలించడానికి భక్తులు కూడా తమ మనసు చంపుకొని వినాయకుడి పై పాదాలతో తొక్కాల్సిన అగత్యం ఏర్పడుతుందని బాధపడుతున్నారు పాదాలు మోపుతూ తరలించడం చూసినవారికి బాధ కల్పించింది.

## ఆగని అక్రమ కలప రవాణా

**మంచాల సెప్టెంబర్ 7 ప్రభాతవార్త :**

మంచాల మండలంలో అనుమతుల్లేకుండానే చెట్ల నరికివేత జరుగుతోంది. పదుల సంఖ్యలో అక్రమంగా నరికిన కట్టెల వాహనాలు యథేచ్ఛగా రవాణా సాగుతోంది. ఈ అక్రమ రవాణా పై పలుసార్లు వార్త కథనాలు వచ్చిన చర్యలు తీసుకున్న దాఖలాలు లేనట్లే కనిపిస్తున్నాయి. అధికారులు చూసి చూడనట్టు వదిలేస్తున్నట్లు అధికారుల కనుసన్నల్లోనే ఇదంతా జరుగుతుందన్నట్లు ఉందని పలువురు ప్రకృతి ప్రేమికులు అధికారులపై ప్రత్యక్షంగానే ఆరోపణలు చేస్తున్నారు. ప్రతి మండలానికి ఒక చెక్ పోస్ట్ పెట్టి అక్రమ రవాణాని అడ్డుకోవాలని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు




## ఉచితంగా మందులు విటమిన్ టాబ్లెట్లుపంపిణీ

**ఘట్‌కేసర్ రూరల్, సెప్టెంబరు, 7, ప్రభాతవార్త:** పోచారం సంస్కృతి టౌన్‌షిప్ పారిశుధ్య సిబ్బంది ఆరోగ్యం కొరకు అవసరమైన మందులు, విటమిన్ టాబ్లెట్లు అవసరం మేరకు ఉచితంగా అందజేస్తున్నట్లు అసోసియేషన్ అధ్యక్షుడు బి. హరిప్రసాద్‌రావు తెలిపారు. సంస్కృతి టౌన్‌షిప్‌లో ఆదివారం పారిశుధ్య సిబ్బందితో కలిసి పర్యావరణ కొరకు మొక్కలు నాటి నీళ్ల పోశారు. అనంతరం పారిశుధ్య సిబ్బందికి విటమిన్ టాబ్లెట్లు పంపిణీ చేశారు. టౌన్‌షిప్‌లో పచ్చదనం మరింత పెంచడానికిఖాళీస్థలాలలోవిరివిగా మొక్కలు నాట నున్నట్లు తెలిపారు. మొక్కల పెరుగుదలకు ప్రతి ఒక్కరు సహకరించాలని అన్నారు. పారిశుధ్య సిబ్బందికి అండగా అసోసియేషన్‌ఉంటుందనిఅధ్యక్షుడుహరిప్రసాద్ అన్నారు.



## బి.ఆర్.ఎస్ పార్టీ వైపే యువత..




**చౌడాపూర్ సెప్టెంబర్ 7 ప్రభాతవార్త**

బిఆర్ఎస్ వైపే యువత ఉన్నారని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ తరపున యువతకే ఎక్కువ ప్రాధాన్యత ఉంటుదని మండల యూత్ అధ్యక్షులు మేగ్య నాయక్ అన్నారు. ఆదివారం చౌడాపూర్ గ్రామ బిఆర్ఎస్ యూత్ నూతన కార్యవర్గం ఎన్నిక కార్యక్రమాన్ని నిర్వహించి, అధ్యక్షులుగా పాల చంద్రశేఖర్, ఉపాధ్యక్షులుగా పరిగి శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శిగా బ్యాగరి ప్రవీణ్, కోశాధికారిగాగూడెం సుదర్శన్, సంయుక్త కార్యదర్శిగా గుండ్ల పల్లి అంజయ్య, కార్యదర్శిగా గొల్ల రాజు, మాల యాదయ్య, సలహాదారులుగా ఎండి ఆదిల్, ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.. ఈ కార్యక్రమంలో చౌడపూర్ గ్రామ కమిటీ అధ్యక్షులు ఎ.కృష్ణయ్య, సీనియర్ నాయకులు పాల నర్సింలు, మాజీ ఉపసర్పంచ్ శివకుమార్, చాకలి యాదయ్య, దాసు, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు .

## చీర్యాలలో ప్రశాంతంగా గణేష్ నిమజ్జనం

**కీసర, సెప్టెంబరు7, ప్రభాతవార్త:** చీర్యాల ఎన్‌జేఆర్ కాలనీ గణేష్ ఉత్సమ కమిటీ, భోజనపల్లి సుందరాచార్యులు (పురోహితులు) ఆద్వర్యంలో జరిగిన మహగణపతి నవరాత్రుల నిమజ్జనం ప్రశాంతంగా జరిగిందని ఆ గ్రామ మాజీ ఉపసర్పంచ్ జిల్లాల తిరుమల్‌రెడ్డి తెలిపారు. ఎన్‌జేఆర్ కాలనీ మహగణపతి లడ్డూ వేలం పాటలో రంగు లలిత చంద్రశేఖర్ దంపతులు రెండు లక్షల ఒక్క రూపాయికి కైవసం చేసుకున్నారు. ఎన్‌జేఆర్ కాలనీ గణేషుడి నవరాత్రులు మహ అంగరంగ వైభవంగా జరుపుకుంటారన్నారు. ఈ కాలనీలో ఇది ఐదో సంవత్సరం గణేష్ నవరాత్రులు, పూజల యొక్క ప్రాముఖ్యత ఏమిటంటే కాలనీవాసులు అందరూ కలిసి నవరాత్రుల్లో మట్టి గణపతిని మాత్రమే ప్రతిష్టిస్తారన్నారు. భోజనపల్లి సుందరాచార్యులు ఆద్వర్యంలో మహ గణేషుని నవరాత్రుల్లో ఆదివారం మహగణపతి హోమం 9 హోమ గుండాలతో కాలనీవాసులు అందరూ మహగణపతి హోమంలో పాల్గొన్నారు. ఎన్‌జేఆర్ గణేష్ ఉత్సవ ఆర్గనైజర్ భోజనపల్లి సుందరాచార్యులు మాట్లాడుతూ ఎన్‌జేఆర్ కాలనీలో జరుగుతున్న పూజలు ప్రతి ఒక్కరికి మార్గదర్శకంగా ఉన్నాయని తెలిపారు. పూజల్లో ఎటువంటి లోటు లేకుండా రోజు ఉదయం, సాయంత్రం గణనాధుడికి పూజలు జరిగాయని తెలిపారు. కీసర సిఐ ఆంజనేయులు, ఎస్ఐ లక్ష్మణ్‌లు గణనాధుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.



## కాలనీ సమస్యలను పరిష్కరిస్తా



**కీసర, సెప్టెంబరు7, ప్రభాతవార్త:**

నాగారం మున్సిపల్ పరిధిలోని 14వ వార్డులోని ఇందిరమ్మ ప్రియదర్శిని వీకర్ సెక్షన్ కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తానని మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఆదివారం 14వ వార్డులోని వివిధ కాలనీలలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీలలో అధికారులతో మాట్లాడి సీసీ రోడ్డు వేయించడానికి కృషి చేస్తానన్నారు. రాత్రి సమయంలో విద్యుత్ స్తంబాలకు లైట్లు లేకుండా కాలనీవాసులు ఇబ్బంది పడుతున్నారని వెంటనే లైట్లు వేయించాలని కోరారన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సరిగ్గా లేదని వెంటనే పరిష్కరించా లన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించార ు. అధికారులతో మాట్లాడి కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఇందిర ప్రియదర్శిని కాలనీ వ్యవస్థాపకులు మోహన్‌రెడ్డి, కాలనీ వాసులు సంజీవయ్య గౌడ్, శ్రీ రాములు, శ్రీనివాస్, సంగీత పాల్గొన్నారు.

## మండల కేంద్రం పై నిర్లక్ష్య వైఖరి తగదు..

దుద్యాల్, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త: మండల కేంద్రంలో కూడా అభివృద్ధి ప నులు చేపట్టాలని, మండల కేంద్రంపై నిర్లక్ష్య వైఖరి తగదని వివిధ పార్టీల నాయకులు గ్రామస్తులు డిమాండ్ చేశారు. ఆదివారం దుద్యాల్ మండల కేంద్రంలో ప్లాకార్డులు ప్రదర్శిస్తూ ర్యాలీ చేపట్టారు. అనంతరం ప్రధాన చౌరస్తాలో నాయకులు మాట్లాడుతూ, జూనియర్ కళాశాల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఐటిఐ కళాశాల, మహిళా శక్తిలో భాగంగా ఏర్పాటు చేయబోయే పెట్రోల్ పంపు, ఏటిసి సెంటర్ ల ు మండల కేంద్రంలో ఏర్పాటు చేస్తేఅభివృద్ధి చెందుతుందన్నారు. మండల కేంద్రంలో ఉండాల్సిన కార్యాలయాలు విద్యాసంస్థలు ఇతరగ్రామాలకు తరలిస్తున్నారని వాపోయారు. ఎంతో కష్టపడి గ్రామాన్ని మండల కేంద్రంగా చేసుకుంటే అభివృద్ధి చేయడంలో నిర్లక్ష్య వైఖరి తగదని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని మండల అభివృద్ధికి సహకరించాలని కోరారు. లో నాయకులు నరేష్ గౌడ్, శ్యాసం వెంకటయ్య, బసిరెడ్డి, జావీద్, బాల్ సింగ్, బుస్స చంద్రయ్య, కాలిగే రాములు, హైమద్ పాషా, రాములు, రమేష్, వెంకటయ్య, అప్సర్ తదితరులు పాల్గొన్నారు.

**IN THE COURT OF THE HON'BLE XV th ADDITIONAL DISTRICT JUDGE, IBRAHIMPATNAM, RANGA REDDY DISTRICT. AT: IBRAHIMPATNAM.**
**O.S.NO. 897 OF 2024.**
**[Old O.S.No. 472 OF 2024]**

BETWEEN:
**Korra Saritha & another ...Plaintiffs**
**A N D**
**Megavath Seetharam & others ...Defendants.**

To:
**The Defendants No.6 and 7**

**1. Megavath Sharada** W/o. Nirmal Raju, aged about 27 years, Occ. Housewife, R/o. H.No.10-143, Patel Chervu Thanda, H/o. Arutla Village, Manchal Mandal, Ranga Reddy District-501508.

**2. Megavath Shirisha** W/o. Ganesh, aged about 28 years, Occ: Housewife, R/o. H.No.10-144, Patel Chervu Thanda, H/o. Arutla Village, Manchal Mandal, Ranga Reddy District-501508.

Madam,

Please take notice that, the Plaintiffs have filed a suit against Megavath Seetharam & others including you for the relief of Partition and Separate Possession and other reliefs, in respect of the agricultural lands bearing Sy.No.505/ఒ, admeasuring Ac.00-04 gts., Sy.No.506/ఇ1, admeasuring Ac.02-19 gts., Sy.No.507/ఆ, admeasuring Ac.00-11 gts., Sy.No.510/ఇ, admeasuring Ac.02-35 gts., Sy.No.535/ఉ, admeasuring Ac.00-02 ½ gts., Sy.No.536/ఎ2, admeasuring Ac.0-09 gts., Sy.No.540/ఇ2, admeasuring Ac.01-22 gts., Sy.No.541/ఇ2, admeasuring Ac.01-22 gts., Sy.No.542/ఇ, admeasuring Ac.01-16 gts., Sy.No.555/ఇ1, admeasuring Ac.00-11 gts., Sy.No.556 admeasuring Ac.01-23 gts., Sy.No.557, admeasuring Ac.02-34 gts., Sy.No.558, admeasuring Ac.02-30 gts., admeasuring Ac.02-30 gts., Sy.No.559, admeasuring Ac.03-03 gts., Sy.No.560, admeasuring Ac.03-00 gts., Sy.No.561, admeasuring Ac.02-13 gts., Sy.No.577/ఎ5, admeasuring Ac.00-36½ gts., Sy.No.578/ఇ2, admeasuring Ac.00-32½ gts., Sy.No.579/ఇ2, admeasuring Ac.00-32½ gts., Sy.No.580/ఎ2, admeasuring Ac.00-36 gts., Sy.No.581/ఎ2, admeasuring Ac.00-35½ gts., Sy.No.582/ఇ2, admeasuring Ac.00-36 gts., Sy.No.583/ఎ2, admeasuring Ac.00-23½ gts., Sy.No.584/ఎ3, admeasuring Ac.00-33½ gts., Sy.No.585/ఇ2, admeasuring Ac.00-39 gts., total measuring Ac.33-39 ½ gts., situated at Arutla Revenue Village, Manchal Mandal, Ranga Reddy District, which is suit schedule property, the said suit is pending, before the Hon'ble XV th Additional District Judge Court, Ibrahimpatnam, Ranga Reddy District, Vide O.S.No. 897/2024, and the same is posted on **15-09-2025 at 10:30 a.m.** for your appearance and filing of written statement on your behalf Hence, you have to appear before the Hon'ble XV th Additional District Judge Court, Ranga Reddy District. At. Ibrahimpatnam, on **15-09-2025, at 10:30 a.m.** by personally or through an Advocate. If you fail to appear on the said date and time the matter will be heard and decided on merits.

// By order of the Court//
**MOKILLA SRINIVAS REDDY**
**ADVOCATE**
H.No. 7-742, Opp: Government Junior College, Ibrahimpatnam, Ranga Reddy District-501506. (T.G)
**Cell: 9849112283.**



వేలంపాటలో లడ్డూను కైవసం చేసుకుని తీసుకెళ్తున్న భక్తులు

## లడ్డు, కలశం వేలంలో రికార్డు ధర

**హుస్నాబాద్ రూరల్/కోహెడ, సెప్టెంబరు 7, ప్రభాతవార్త:** కోహెడ మండలం సముద్రాల గ్రామంలో గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఏర్పాటుచేసిన వినాయకమండపంలో ఆదివారం లడ్డూ, కలశం వేలంపాట నిర్వహించగా ఈసారి రికార్డు ధర పలికినట్లు గ్రామస్తులు చెబుతున్నారు. వేలంలో లడ్డూకు రూ. 90వేలకు గ్రామానికి చెందిన సుంకరి సంపత్ కైవసం చేసుకోగా, కలశంను మాజీ సర్పంచ్ పిల్లి మాధవి రాజయ్య 1లక్షా 1,116 రూపాయలకు కైవసం చేసుకున్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వవిద్యార్థులు

**హుస్నాబాద్ టౌన్, సెప్టెంబరు 7, ప్రభాతవార్త :** పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నతపాఠశాలలో ఆదివారం 1999-2000ల విద్యాసంవత్సరంలో పదవ తరగతి పూర్తిచేసిన విద్యార్థులు 25 ఏండ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా సిల్వర్ జూబ్లీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో వారికి విద్యా, బుద్దులు నేర్పిన గురువులను శాలువాలతో సత్కరించి, జ్ఞాపికలు అందజేశారు. చిన్ననాటి జ్ఞాపకాలను నెమరేసుకుని, ఆటా, పాటలతో ఉల్లాసంగా గడిపారు.

## ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలు ఘనంగా జరుపుకుందాం



ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలపై చర్చిస్తున్న ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు

**న్యాల్‌కల్, సెప్టెంబరు 7, ప్రభాతవార్త:** రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) శతాబ్ది ఉత్సవాలను ఘనంగా జరుపుకుందామని ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు తీర్మానించుకున్నారు. ఆదివారం మండల కేంద్రమైన న్యాల్‌కల్‌లోని హనుమాన్ ఆలయంలో ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు ప్రత్యేకంగా సమావేశమై శతాబ్ది ఉత్సవాల్లో ప్రతి హిందువు పాల్గొనేలా చూడాల్సిన అవసరం ఉందన్నారు. శతాబ్ది ఉత్సవాలను ఉత్సాహంగా జరుపుకోవాలని, అందుకు ప్రతి హిందువు సహకారం తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు పవర్ రామ్‌చందర్, మున్నూర్ అశోక్, పట్లోళ్ల నరసింహారెడ్డి, గార్లపల్లి సాయి, శ్రీశైలం, కుమ్మరి రాజు, గాండ్ల మహేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పోచమ్మ ఆలయ నూతన కార్యవర్గం



పోచమ్మ ఆలయ నూతన కమిటిని సన్మానిస్తున్న కాలనీ వాసులు

**జహీరాబాద్, సెప్టెంబరు 7, ప్రభాతవార్త:** పట్టణంలోని హౌసింగ్‌బోర్డు, నారాయణనగర్, వెంకట రమణ కాలనీ వాసులు ఆదివారం పోచమ్మ తల్లి ఆలయ ఆవరణలో సమావేశమై ఆలయ అభివృద్ధికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చర్చించి ఆలయ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షుడిగా శ్రీనివాస్‌రెడ్డి, అధ్యక్షుడిగా నల్లగొల్ల శ్రీశైలం, ప్రధాన కార్యదర్శిగా పబ్బతి రాకేష్ ఉపాధ్యక్షులుగా వెంకట్‌రాంరెడ్డి, శివముదిరాజ్, కోశాధికారిగా ముత్యాల మహేష్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆలయ నూతన కమిటీ బాధ్యులను కాలనీవాసులు ఘనంగా సన్మానించారు.

## గ్రామ సుభిక్షాన్ని కాంక్షిస్తూ మైకోడ్‌లో యజ్ఞాలు



మైకోడ్‌లో గ్రామ సుభిక్షాన్ని కాంక్షిస్తూ యజ్ఞం నిర్వహిస్తున్న భక్తులు

**మనూర్, సెప్టెంబరు 7, ప్రభాతవార్త:** మండల పరిధిలోని మైకోడ్ గ్రామంలో గ్రామ సుభిక్షాన్ని కాంక్షిస్తూ వివేకానంద సమితి ఆధ్వర్యంలో ఆదివారం యజ్ఞం పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ప్రతి మాసం మొదటి ఆదివారం గ్రామానికి చెందిన భక్తులచే యజ్ఞాలు చేయడం గ్రామంలో కొంత కాలంగా ఆనవాయితీగా వస్తోంది. ఇందులో భాగంగా గ్రామంలో గ్రామానికి చెందిన దంపతులచే ఆలయ అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వివేకానంద సేవ సమితి బాధ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## టార్పాలిన్లు అందజేత

**చిన్నశంకరంపేట, సెప్టెంబర్ 7,ప్రభాతవార్త:** ఇటీవల కురిసిన వర్షాలకు మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఇల్లు కూలిపోయి ప్రజలు ఇబ్బందులు పడ్డారు. మండల పరిధి రామాయపల్లి గ్రామంలో వర్షంవల్ల ఇళ్లు కోల్పోయిన బాధితులకు సానిక్ష ఫౌండేషన్ ఆధ్వర్యంలో హెల్పింగ్ హ్యాండ్ భాగ్యనగరం సహకారంతో పేదలకు టార్పాలిన్లను అందించారు.కార్యక్రమంలో సానిక్ష ఫౌండేషన సహవ్యవస్థాపకులు రాజశేఖర్‌రెడ్డి, సానీక్ష ఫౌండేషన్ అధ్యక్షుడు శివ, మహేష్, తెలంగాణ గవర్నమెంట్ డిగ్రి కళాశాల సూపరిం టెండెంట్, కాంగ్రెస్ నాయకులు నవిన్‌రెడ్డి, రవితేజ, ఫౌండేషన్ సభ్యులు రాజు,శ్రీకాంత్, కిరణ్ శ్రీను, శ్రీకాంత్, వినోద్, జీవన్ పాల్గొన్నారు.

# పంచాయతీ కార్యదర్శుల సమస్యలపై సర్కార్ స్పందించాలి

### టిఎన్జీవోస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పరమేశ్వర్, విక్రమ్‌రెడ్డి




మాట్లాడుతున్న టిఎన్జీవోస్ నేత

**సిద్దిపేట అర్బన్, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త :** గ్రామ పంచాయతీ కార్యదర్శుల సమస్యలపై సర్కార్ వెంటనే స్పందించాలని...పెండింగ్‌లో ఉన్న బిల్లులను త్వరగా చెల్లించాలని టిఎన్జీవోస్, టిజిఈజెఎసి జిల్లా చైర్మన్ గ్యాదరి పరమేశ్వర్, కార్యదర్శి కొమాండ్ల విక్రమ్‌రెడ్డి, తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల సెంట్రల్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు సందిల బలరాంలు డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో ఆదివారం నిర్వహించిన తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల ఫోరం కార్యవర్గ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. పంచాయతీ కార్యదర్శులు పని ఒత్తిడితోపాటు తీవ్రమైన మానసిక వేదనను అనుభవిస్తూ గ్రామాల్లో జరుగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలలో కీలకంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. గత 18 నెలలుగా గ్రామాల్లో పెట్టిన ఖర్చులను నేటీ వరకు ప్రభుత్వం చెల్లించడం లేదన్నారు. పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. పంచాయతీ కార్యదర్శులపై అధికారుల వేధింపులు మానుకోవాలన్నారు.ఒక్కో పంచాయతీ కార్యదర్శికి రెండు మూడు గ్రామాలు ఉండడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పంచాయతీ కార్యదర్శులపై విధించిన సస్పెషన్లు ఎత్తివేసి వెంటనే విధుల్లోకి తీసుకోవాలన్నారు. గత బతుకమ్మ పండుగకు పెట్టిన ఖర్చులు ఇప్పటి వరకు రాలేదని రాబోవు పండుగలకు నిధులు విడుదల చేయాలన్నారు. నిధులు విడుదల చేయకపోతే గ్రామాల్లో కార్యదర్శులు పనులు చేయలేరన్నారు. పంచాయతీ కార్యదర్శులకు పదోన్నతులతో పాటు సమస్యలను పరిష్కరించాలని త్వరలో రాష్ట్ర టిఎన్జీవోస్ కమిటీ దృష్టికి తీసుకెళ్తామన్నారు. కార్యక్రమంలో టిఎన్జీవోస్ ప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



నూతన కమిటీ సభ్యులను సన్మానిస్తున్న దృశ్యం

## వీరశైవలింగాయత్ బొడ్మట్‌పల్లి అధ్యక్షుడిగా ఉప్పు వినోద్

**టేక్మాల్, సెప్టెంబరు 7 ప్రభాతవార్త :** మండల పరిధిలోని బొడ్మట్‌పల్లి వీరశైవ లింగాయత్ సమాజం ఆదివారం నూతన కమిటీని ఎన్నుకుంది. వీర శైవాలింగాయత్ సమాజం అధ్యక్షుడిగా ఉప్పు వినోద్ కుమార్, ఉపాధ్యక్షులుగా పట్లోళ్ల సాయిప్రసాద్, ప్రధాన సలహాదారుగా ఉప్పు బస్వరాజు(చైర్మన్) ప్రధాన కార్యదర్శిగా ముద్దపురం నాగప్ప, సహాయ కార్యదర్శి గా ఉప్పు నరసప్ప, కోశాధికారిగా గటంగారి ఈశ్వరప్ప,కార్యవర్గ సభ్యులుగా ఉప్పు ఆనంద్ కుమార్, ఉప్పు అరవింద్, ముద్దపురం మల్లేషం, ముద్దాపురం రవి,ముద్దాపురం శ్రావణ్, ముద్దపురం వీరప్ప, ఉప్పు శరణప్ప, ముద్దాపురం సందీప్, ఉప్పు శివకుమార్, ఉప్పు చిన్నబస్వరాజ్, బద్ధ చంద్రప్ప, పారిశెట్టి విజయ్, ఉప్పు వీరన్న, జంగం వీరయ్య స్వామి, జంగం రాజు, ముద్దపురం చిన్న వీరప్ప, ఘటంగారి రజిత, ఘటంగారి యశ్వంత్, ఉప్పు రవీందర్, పట్లోళ్ల శ్రావణ్ కుమార్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## ధనురాలో సిసి కెమెరాల ఏర్పాటు

**టేక్మాల్, సెప్టెంబరు 7 ప్రభాతవార్త :** మండలం ధనురా గ్రామంలో స్థానిక ఎస్సై రాజేష్ సూచనల మేరకు తక్షణమే స్పందించి విక్టరీ వెంకటేష్ ఫ్యాన్స్ అసోసియేషన్ రాజా యూత్ ఆధ్వర్యంలో ఆదివారం సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. గ్రామంలోని ప్రధాన కూడలిలలో చౌరస్తా ప్రాంతాలలో యూత్ సభ్యులు సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. సీసీ కెమెరాలు ఏర్పాటుతో నేరాల నియంత్రణతో పాటు, గ్రామానికి ఎంతో సెక్యూరిటీగా ఉంటుందని తెలిపారు. సీసీ కెమెరాలు బిగించి గ్రామాభివృద్ధికి దోహదపడుతున్న రాజా యూత్ సంఘ సభ్యులను ఎస్సై రాజేష్, జోగిపేట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సత్యనారాయణ, మాజీ సర్పంచ్ గౌతం రాజ్, గ్రామ పెద్దలు అభినందించారు. ఇందులో రాజాయుత్ సంఘ సభ్యులు దస్తగిరి, అంజన్న అభిషేక్ శ్రీను దుర్గాప్రసాద్ వెంకటేష్ మల్లేశం సన్నీ మహేష్ సుదర్శన్ కిషోర్ మధు ప్రణీత్ కన్నా ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు. స్థానిక ఎస్ఐ రాజేష్ రాజా యూత్ సభ్యులకు అభినంధించారు.

## హుస్నాబాద్ నుంచి అరుణాచలంకు ప్రత్యేక బస్సు

**హుస్నాబాద్ రూరల్, సెప్టెంబరు 7, ప్రభాతవార్త :** హుస్నాబాద్ బస్‌డిపో నుండి అరుణాచలం ఆలయ ప్రదిక్షనలు చేసేందుకు వెల్లే భక్తుల సౌకర్యం కోసం హుస్నాబాద్ బస్‌స్టాండ్ నుండి ప్రత్యేక బస్సు ఏర్పాటు చేసినట్లు బస్ డిపో మేనేజరు వెంకన్న ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా విడుదల చేసిన ప్రకటనలో అరుణాచలం వెల్లే బస్సు ఈనెల 9వ తేదీన హుస్నాబాద్ బస్టాండ్ నుండి బయలుదేరి 11వ తేదీన అరుణాచలగిరి ప్రదక్షన పూర్తి చేసుకుని 12వ తేదీన అలంపూర్ జోగులాంబ అమ్మవారి శక్తి పీఠం దర్శనం పూర్తి చేసుకుని తిరిగి హుస్నాబాద్‌కు బయలుదేరుతుందన్నారు. ఈ అవకాశాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని పూర్తి వివరాల కోసం 9959225930, 7382852772 నంబర్లకు సంప్రదించాలన్నారు.

## నేడు రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం

**న్యాల్‌కల్, సెప్టెంబరు 7, ప్రభాతవార్త:** ఈ నెల 8న మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఆయా రాజకీయ పార్టీల నాయకులతో ముసాయిదా ఓటర్ జాబితాపై సమావేశం నిర్వహిస్తున్నట్లు మండల అభివృద్ది అధికారి శ్రీనివాస్ పేర్కొన్నారు.ఉదయం గంటలకు రాజకీయ పార్టీల నాయకులతో ఎంపిటిసి, జడ్పీటిసి ఎన్నికలను పురస్కరించుకుని ముసాయిదా ఓటర్ల జాబితాపై, పోలింగ్ కేంద్రాలపై చర్చించడం జరుగుతుందన్నారు. ఆయా రాజకీయ పార్టీల నాయకులు హాజరై సూచనలు చేయాలని ఎంపిడిఓ కోరారు.

## వరద బాధితులకు టార్పాలిన్‌లు అందజేత

**రామాయంపేట మున్సిపాలిటీ, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త :** ఇటీవల కురిసన భారీ వర్షాల కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేదలకు సహాయంగా హైదరాబాద్‌కు చెందిన ఇక్షణ ఫౌండేషన్, సానీక్ష ఫౌండేషన్ సభ్యులు చేయూత నందించారు. ఆదివారం వారు హెల్పింగ్ హ్యాండ్ హైదరాబాద్ వారి సహకారంతో రామాయంపేట మండలంలోని పలు గ్రామాల్లో టార్పాలిన్ షీట్లు పంపిణీ చేశారు. అంతే కాకుండా చిన్న శంకరంపేట మండలం రామాయపల్లి, రామాయంపేట మండలం సదాశివనగర్ తండా, తొనిగండ్ల గ్రామపంచాయతీ పరిధిలోని నారాయణ తండా ప్రాంతాల్లో నివసించే బాధితులకు సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో ఇక్షణ ఫౌండేషన్ సహవ్యవస్థాపకులు రాజ్ శేఖర్ రెడ్డి, సానీక్ష ఫౌండేషన్ అధ్యక్షులు శివ, మహేష్, తెలంగాణ ప్రభుత్వ డిగ్రీ కళాశాల సూపరింటెండెంట్, కాంగ్రెస్ నాయకులు నవీన్ రెడ్డి, రవి తేజ, ఇక్షణ ఫౌండేషన్ సభ్యులు రాజు, శ్రీకాంత్, కిరణ్, శ్రీను పాల్గొన్నారు. వారితో గ్రామస్తులు శ్రీకాంత్, వినోద్, జీవన్ కార్యక్రమంలో భాగమయ్యారు. గ్రామస్థులు ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగాలని కోరుకున్నారు.

## శివాలయం గణపతి లడ్డూ కైవసం చేసుకున్న గోలి సంతోష్

**గజ్వేల్ టౌన్, సెప్టెంబర్ 7 (ప్రభాతవార్త):** పట్టణంలోని శివాలయంలో ఏర్పాటుచేసిన గణపతి నిమజ్జన కార్యక్రమాన్ని శనివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గణపతి లడ్డూ వేలం వేయగా కొండపోచమ్మ దేవాలయ మాజీ డైరెక్టర్ గోలి సంతోష్ రూ.ఒక లక్షా వెయ్యి రూపాయలకు వేలం పాడి దక్కించుకున్నారు. ఈ సందర్భంగా గోలి సంతోష్ మాట్లాడుతూ గణపతి అనుగ్రహంతో అందరూ బాగుండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యగారి శ్రీనివాస్, నాగేంద్రం, నేతి శ్రీనివాస్, అత్తెల్లి కిషన్, ఉప్పల రమేష్, సురేందర్, ఆలయ కమిటీ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

### సిరి యూత్ గణపతి కలశం రూ.1.25 లక్షలు

గజ్వేల్ పట్టణంలోని భారత్‌నగర్‌లో సిరి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన భారీ గణనాథుని నిమజ్జన వేడుకలను కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ సందర్భంగా వినాయకుని కలశం వేలం వేయగా నాచారం దేవాలయ డైరెక్టర్ జగ్గయ్యగారి శేఖర్ అత్యధికంగా రూ.1.25 లక్షల వేలం పాడి కైవసం చేసుకున్నారు. కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్ గుంటుకు శిరీష రాజు, సిరి యూత్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



గోలి సంతోష్‌కు లడ్డూను అందజేస్తున్న నిర్వాహకులు



మాట్లాడుతున్న కవి ఆచార్యులు కసిరెడ్డి వెంకటరెడ్డి

### విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దడంలో

## ఉపాధ్యాయుల పాత్ర కీలకం : కసిరెడ్డి వెంకటరెడ్డి

**జహీరాబాద్, సెప్టెంబరు 7, ప్రభాతవార్త:** విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని ఉస్మానియా యూనివర్సిటీ మాజీ ప్రొఫెసర్ కవి, ఆచార్యులు కసిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల యాజమాన్యాల ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని ఎస్వీఆర్ గార్డెన్‌లో ఏర్పాటుచేసిన ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ఉపాధ్యాయులను ఉద్దేశించి ప్రసంగించారు. రాయిని శిల్పి అందంగా చెక్కి పూజలు అందుకునేలా చేసినట్లు ఉపాధ్యాయులు సైతం విద్యార్థులను తీర్చిదిద్దుతున్నారని కొనియాడారు. ఎంఈఓ మాణయ్య మాట్లాడుతూ జహీరాబాద్ ప్రాంతలో విద్యాభివృద్దికి ప్రయివేటు పాఠశాలల యాజమాన్యాలు ఎంతో కృషిచేస్తున్నాయని కొనియాడారు. విద్యా ప్రమాణాల మెరుగుకు ప్రభుత్వం నుంచి ప్రైవేటు పాఠశాలలకు అవసరమైన సహాయాలు అందేలా చూస్తున్నామన్నారు. కార్యక్రమంలో ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాల రాష్ట్ర కోశాధికారి నాగవర్ధన్‌రెడ్డి, జహీరాబాద్ ట్రెస్మా అధ్యక్షుడు టి.కృష్ణారెడ్డి, గౌరవ అధ్యక్షుడు అయ్యప్పరెడ్డి, యజమానులు ఆర్ ధశరథ్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, జాకీర్ హుస్సేన్, పసారి శేకర్, కవిత, ఎం వెంకటయ్య, డాక్టర్ ఆరాధనరెడ్డి, వెంకటరామిరెడ్డి, సునీల్‌కుమార్ పాల్గొనగా ఉత్తమ ఉపాధ్యాయులను శాలువాతో సత్కరించి మెమొంటోలు అందచేశారు.

## వంటేరుకు పలువురి పరామర్శ

**జగదేవ్‌పూర్, సెప్టెంబర్ 7 (ప్రభాతవార్త):** బిఆర్ఎస్ గజ్వేల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్, ఎఫ్‌డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి మాతృమూర్తి మూడు రోజుల క్రితం మృతిచెందగా విషయం తెలుసుకున్న పలువురు నాయకులు ఆదివారం దౌలాపూర్ గ్రామంలోని వారి స్వగృహానికి చేరుకొని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. పరామర్శించిన వారిలో జనగామ ఎమ్మెల్యే పల్ల రాజేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, దేవిప్రసాద్, గజ్వేల్ ఏఎంసి మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, మాజీ వైస్ చైర్మన్ రాచమల్ల ఉపేందర్ రెడ్డితో పాటు పలువురు మండల నాయకులు తదితరులు ఉన్నారు.

## చౌటకూరులో వైభవంగా గణపతి శోభాయాత్ర

**చౌటకూరు, సెప్టెంబరు 7, ప్రభాతవార్త:** మండల కేంద్రంలో వినాయక నిమజ్జనం ప్రశాంతంగా ముగిసింది. 11 రోజుల పాటు భక్తులచే పూజలందుకున్న గణనాథుడిని అందంగా అలంకరించిన వాహనంలో ప్రతిష్టించుకుని భజనలు చేస్తూ గ్రామంలోని పురవీధుల గుండా ఊరేగింపుగా చెరువు వద్దకు తరలించి నిమర్జనం చేశారు. నిమర్జన కార్యక్రమాలు ప్రశాంతంగా ముగిసేలా పోలీసులు, గ్రామ స్థాయి నాయకులు తమ వంతు సహకారం అందచేశారు.

## రూ. 51 వేలకు లడ్డూను దక్కించుకున్న కాశన్న

**చౌటకూరు, సెప్టెంబరు 7, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని శ్రీ కాశి అన్నపూర్ణ విశ్వేశ్వర కాలనీలో వినాయక నవరాత్రులను పురస్కరించుకుని పూజలు అందుకున్న వినాయకుడి నిమజ్జనం కార్యక్రమం వైభవంగా నిర్వహించారు అంతకు ముందు గణపతి చేతిలో ఉండి నిత్య పూజలందుకున్న లడ్డూలకు వేలంపాట నిర్వహించగా గ్రామానికి చెందిన కాశన్న గారి కరుణాకర్ 51 వేల రూపాయలకు దక్కించుకున్నారు.

## ఘనంగా శ్రీసాయి గణేష్ నిమజ్జనోత్సవం

**నర్సాపూర్, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త:** నర్సాపూర్ మున్సిపనాలిటీ పరిధిలోని ఎస్జీఎస్ఓ కాలినిలో గల సాయిబాబా మందిరంలో శ్రీ సాయి గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గణనాధుడి ప్రతిష్టించారు. నవరాత్రౌత్సవాల్లో బాగంగా 11 రోజులు నిత్య పూజలు గావించి 11 రోజు సంపూర్ణ చంద్ర గ్రహణం ఉన్నందున నిర్వాహకులు ఉదయమే 11 రోజులు పూజలు అందుకున్న బడా గణేష్ నిమజ్జన కార్యక్రమం చేపట్టారు. సాయంత్రం నాలుగు గంటల వరకు నర్సాపూర్ రాయరావు చెరువులో నిమజ్జన చేసి నిమజ్జనోత్సవ కార్యక్రమం పూర్తి చేయడం జరిగిందని ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. అదేవిదంగా నర్సాపూర్ మండల పరిధిలోని తుజాల్‌పూర్ గ్రామంలోని మహాయూత్ అధ్వర్యంలో ప్రతిష్టించిన గణనాధుడికి 11 రోజులుగా ప్రత్యేక పూజలందుఎకొని నిమజ్జనోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూత్ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రూ. 90 వేలు పలికిన గణనాధుని లడ్డూ

### కైవసం చేసుకున్న మాజీ కౌన్సిలర్ బుచ్చేష్ యాదవ్

**నర్సాపూర్, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త:** నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 10 వ వార్డు శ్రీరామ్ నగర్ కాలనీలోని ధర్మసేన యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన గణనాధుని వద్ద నవరాత్రులొత్సవంలో ప్రతి రోజు ఉదయం సాయంత్రం ప్రత్యేక పూజలు కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఈ గణనాథుడి నిమజ్జనోత్సవం కార్యక్రమం నిర్వహించగా అదే సమయంలో గణనాధుని లడ్డూ ప్రసాదాన్ని వేలం వేశారు. ఈ లడ్డు ప్రసాదాన్ని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ వనముల బుచ్చేష్ యాదవ్ వేలం పాటలో 90 వేలకుపాట పాడి గణనాథుని లడ్డు ప్రసాదాన్ని కైవసం చేసుకున్నారు. అనంతరం ఈ గణనాథుడు నిమజ్జనోత్సవానికి తరలించారు. ఈ కార్యక్రమంలో పూజారి గురుజీ వీరప్పస్వామి, శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ పైడి శ్రీధర్ గుప్తా, రేఖ వెంకటేష్ గుప్తా, రవీందర్ గుప్తా, గజవాడ అశోక్ గుప్తా, మహిపాల్ రెడ్డి, నోముల శ్రీనివాస్ గుప్త,నోముల వీరేష్ గుప్త, రింగుల ప్రసాద్, నిర్వాహకులు పైడి నితిన్, పార్థివ్‌గౌడ్, దిలీప్,బన్నీ పాల్గొన్నారు



వేలం పాటలో రూ. 90 వేలకు లడ్డూను దక్కించుకున్న బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు, మాజీ కౌన్సిలర్ బుచ్చేష్ యాదవ్

## ప్రశాంతంగా ముగిసిన గణేశ్ నిమజ్జనాలు

### -ఊపిరి పీల్చుకున్న పోలీసులు, అధికారులు

**జహీరాబాద్, సెప్టెంబరు 7, ప్రభాతవార్త:** పట్టణంతోపాటు నియోజకవర్గంలోని ఆయాగ్రామాల్లో వినాయకచవితిని పురస్కరించుకుని కొలువుదీరిన గణనాథులను నవరాత్రులు భక్తి శ్రద్దలతో పూజలు నిర్వహించి గంగమ్మ ఒడికి(నిమజ్జనానికి) తరలించే కార్యక్రమాలు ప్రశాంతంగా ముగియడంతో అటు పోలీసులు, ఇటు మున్సిపల్, పంచాయతీ అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. జహీరాబాద్-బీదర్ రోడ్డులోని కొత్తూర్(బి) గ్రామ శివారులోని నారింజ ప్రాజెక్టు వద్ద అధికారులు, పోలీసులు ప్రత్యేక ఏర్పాట్లు చేసి వక్రతుండుడి నిమజ్జన కార్యక్రమాలు ప్రశాంతంగా నిర్వహించేలా చూశారు. బొజ్జగణపయ్య నిమజ్జనాలు ప్రశాంతంగా సాగేందుకు డిఎస్‌పి సైదా నాయక్ ఆధ్వర్యంలో సిఐలు శివలింగం, జక్కుల హనుమంతు, ఎస్ఐలు వినయ్‌కుమార్, ఎం కాశీనాథ్, రాజేందర్‌రెడ్డి, దోమ సుజిత్, నరేష్‌లు తమ సిబ్బందితో, జహీరాబాద్ మున్సిపల్ అధికారులు గణేష్ నిమర్జన ఉత్సవ కమిటీ సభ్యులు చర్యలు తీసుకుని సఫలీకృతులయ్యారు.

### ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులకు

## ప్రత్యేక హాస్టల్ ఏర్పాటు చేయాలి : చరణ్



మాట్లాడుతున్న చరణ్

**హుస్నాబాద్ రూరల్, సెప్టెంబరు 7, ప్రభాతవార్త :** హుస్నాబాద్‌కు నూతనంగా మంజూరైన ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులకు ప్రత్యేక హాస్టల్‌ను కేటాయించాలని ఎబివిపి నగర కార్యదర్శి భీమగోని చరణ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం హుస్నాబాద్‌లోని ఎస్సి గర్ల్స్(ప్రీమెట్రిక్) హాస్టల్‌ను సంఘం నాయకులతో కలిసి సందర్శించారు. అనంతరం మాట్లాడుతూ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులకు కేటిచించడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. హుస్నాబాద్‌లో బాలికల హాస్టల్ ఎన్నో ఏండ్లుగా కొనసాగుతుందని, ఈ హాస్టల్‌ను అలాగే కొనసాగించడంతో పాటు ఇంజనీరింగ్ విద్యార్థులకు వేరే చోట భవనం కేటాయించాలన్నారు. అభివృద్ధి చేయడం అంటే ఉన్న దాంట్లో సర్దుబాటు చేయడం కాదని, నూతన పాఠశాలలు, కళాశాలలు, హాస్టల్‌లు తీసుకువచ్చి వాటిని మెరుగు పరిస్తేనే అభివృద్ధి జరిగినట్లు అని ఈ ప్రాంత ఎమ్మెల్యే, మంత్రి పొన్నం ప్రభాకర్ గ్రహించాలన్నారు. కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు రాజు, సంయుక్త కార్యదర్శి అంజితో పాటు తదితరులు ఉన్నారు.

### విద్యార్థుల బంగారు భవిష్యత్ నిర్మాణంలో

## ఉపాధ్యాయుల కృషి అపారం : కౌన్సిలర్ శోభరాఘురాామ్




ఉపాధ్యాయులను సన్మానిస్తున్న కౌన్సిలర్ శోభరాఘురామ్

**సిద్దిపేట అర్బన్, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త :** విద్యార్థుల బంగారు భవిష్యత్ నిర్మాణంలో ఉపాధ్యాయుల కృషి అపారమని కౌన్సిలర్ కాటం శోభ రాఘురామ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని 42వ వార్డులో గురుపూజోత్సవం సందర్భంగా స్పైస్ వరల్డ్ స్కూల్‌లో ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సత్కరించి సర్టిఫికెట్లు అందజేసి ఆమె మాట్లాడారు. ఉపాధ్యాయులు సమాజానికి మార్గదర్శకులని..ప్రతి విద్యార్థిని ఉత్తమ పౌరుడిగా తీర్చిదిద్దాలన్నారు.అనంతరం విద్యార్థులు గురువులకు కృతజ్ఞత తెలుపుతూ సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఎంతగానో అకట్టుకున్నాయి. కార్యక్రమంలో ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు,విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడిగా దయానంద్

**సదాశివపేట, సెప్టెంబర్ 7(ప్రభాతవార్త):** రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడిగా సదాశివపేట మండలం ముబారక్‌పూర్ పాఠశాల ప్రధనోపాధ్యాయులుగా పనిచేస్తున్న దయానంద్‌కు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఆవార్డుగ్రహీత దయానంద్ మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తిలో తాను చేసిన కృషికి ప్రభుత్వం, అధికారులు గుర్తించి ఈ అవార్డు అందజేయడం ఆనందంగా ఉందన్నారు. సదాశివపేట మండలం ముబారక్ పూర్ గ్రామంలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్న తాను సమయపాలన పాటిస్తానని బడికిరాని విద్యార్థులను వారి ఇంటి వద్దకు వెళ్లి బడికి వచ్చేలా ప్రోత్సహిస్తానని అన్నారు. ఈ ఆవార్డు రావడంతో తనకు మరింత బాధ్యత పెరిగిందన్నారు. రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు అందుకోవడం పట్ల పూర్వ విద్యార్థులు అభినందనలు తెలిపినందుకు వారికి ధన్యవాదాలని ఈ సందర్భగా దయానంద్ తెలిపారు.

## విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్యవర్గం



కొల్చారం మండల విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్యవర్గం

**కొల్చారం, సెప్టెంబరు 7(ప్రభాతవార్త):** కొల్చారం విశ్రాంత ఉద్యోగుల సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. మండల కేంద్రమైన కొల్చారం లోని మండల వనరుల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో విశ్రాంత ఉద్యోగుల సంఘం మెదక్ జిల్లా అధ్యక్షుడు జగదీష్ చంద్ర ఆధ్వర్యంలో పరిశీలకులు సత్యనారాయణ పర్యవేక్షణలో నూతన కార్యవర్గాన్ని నియమించారు.అధ్యక్షులుగా సంజీవరావు, కార్యదర్శిగా మల్లారెడ్డి, కోశాధికారిగా శామ్యూల్, అసోసియేట్స్ అధ్యక్షుడిగా దశరథ రాములు, ఉపాధ్యక్షుడిగా సాదత్ ఆలీ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు సంజీవరావు మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంతి ఉద్యోగులు, పెన్షన్ దారులు తదితరులు ఉన్నారు.

## చాట్లపల్లి వినాయక యూత్ లడ్డూ రూ.లక్షా 2,116

**జగదేవ్‌పూర్, సెప్టెంబర్ 7 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని చాట్లపల్లి గ్రామంలో వినాయక యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణపతి లడ్డూ వేలంపాట నిర్వహించగా అదే గ్రామానికి చెందిన న్యాలమడుగు బాలకృష్ణారెడ్డి వేలంపాటలో పాల్గొని రూ.లక్షా 2,116 దక్కించుకోగా వారికి వినాయక యూత్ కమిటీ శాలువాతో ఘనంగా సన్మానించి గణనాథుని ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో వినాయక యూత్ కమిటీ సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.



బాలకృష్ణారెడ్డికి లడ్డూను అందజేస్తున్న వినాయక యూత్ సభ్యులు